

మా కలం - సామాన్యుడి బలం
# నంది పత్రిక
జాతీయ తెలుగు దిన పత్రిక
RNI-APTEL/2023/88162
GSTIN 37AMRPM5719R1ZX

గూడూరులో దేశంలోనే అతిపెద్ద ఫర్నిచర్ పార్క్ రాబోతోంది



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 177 | శుక్రవారం 023- 07 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028

# ఏపీకి నేను మేనమామను...
## మేనమామ ఎప్పుడూ ఉత్త చేతులతో రాడు:



# 50 శాతం పట్టభద్రుల్లో నైపుణ్యాలు శూన్యం



**తిరుపతి జిల్లా శ్రీసిటీలో అంతర్జాతీయ యూనివర్సిటీ ప్రారంభం**

**యువతలో నైపుణ్యాల అంతరాన్ని పూడ్చడమే తమ లక్ష్యమన్న చైర్మన్ శ్రీనిరాజు**

**సీఎం చంద్రబాబు నిర్దేశం మేరకే గ్యారంటీ ఉపాధి లక్ష్యంగా వర్సిటీ ఏర్పాటు**

**విదేశీ వర్సిటీల తరహాలో వర్క్ స్టడీ మోడల్‌ను అమలు చేస్తున్నట్లు వెల్లడి**

మన దేశంలో ఏటా కోటికి పైగా యువత డిగ్రీలు పూర్తి చేస్తున్నా, వారిలో 50 శాతానికి పైగా మందిలో ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు ఉండటం లేదని శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నైపుణ్యాల కొరత కారణంగా 18-22 ఏళ్ల మధ్య వయసున్న యువత నుంచి ఉత్పాదకత కొరవడుతోందని ఆయన అన్నారు.

# స్పీడ్ పోస్టులో గంజాయి దందా

2

## ఆర్థిక ఇంధన భద్రత కోసం సమష్టిగా కృషిచేయాలని భారత్ జపాన్ నిర్ణయించాయి



ఇందుకోసం ఉమ్మడిగా రోడ్ మ్యాప్ ను రూపొందిం చాయి. దౌత్య సంబంధాలు ఏర్పడి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా...రక్షణ, ఆర్థిక భద్రత, కృత్రిమ మేధస్సు, ఇంధన రంగాల్లో ఇరుదేశాల మధ్య, పలు ఒప్పందాలు కుదిరాయి. సైనిక పరికరాలను సంయుక్తంగా అభివృద్ధి చేయాలని అవగాహనకు వచ్చాయి.

# తెలంగాణ భవన్ వద్ద హైటెన్షన్.. పోలీసుల అదుపులో హరీశ్ రావు



గురుకులాల్లో అవినీతి, రాష్ట్ర అప్పుల అంశాలపై చర్చించేందుకు గన్‌పార్క్‌కు బయల్దేరిన బీఆర్ఎస్ నేత హరీశ్‌రావును తెలంగాణ భవన్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. అనుమతి లేదని ముందుకు వెళ్లనివ్వలేదు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

2

**గన్‌పార్క్‌కు వెళ్తుండగా తెలంగాణ భవన్ వద్ద హరీశ్‌రావును అడ్డుకున్న పోలీసులు**

**బీఆర్ఎస్ కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట జరగడంతో ఉద్రిక్తత**

**కారు దిగి నడుచుకుంటూ వెళ్లే ప్రయత్నం చేసిన హరీశ్‌రావును అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**గురుకులాల అవినీతి, రాష్ట్ర అప్పులపై చర్చకు మంత్రులు సవాల్**

# బోడుప్పల్‌లో భూ పోరాటం..
## కల్వకుంట్ల కవిత అరెస్ట్



2

**-తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్**

**-ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చడం లేదని ఆరోపణ**

**-కవితతో పాటు పలువురు కార్యకర్తలను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు.

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
# టీచర్లకూ మధ్యాహ్న భోజనం




**ప్రభుత్వ పాఠశాలల టీచర్లకు మధ్యాహ్న భోజనం**

**భోజన నాణ్యత, పర్యవేక్షణ పెంచడమే లక్ష్యం**

**తెలంగాణ ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయం**

ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఉపాధ్యాయులకు కూడా వర్తింపజేయాలని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థులకు అందజేసే భోజనం నాణ్యతను పెంచడంతో పాటు, పర్యవేక్షణను మెరుగుపరిచి జవాబుదారీతనాన్ని పటిష్ఠం చేసేందుకే ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పీఎం-పోషణ్ (మధ్యాహ్న భోజనం) పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులకు పౌష్టికాహారం అందుతోంది. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా అదే భోజనాన్ని స్వీకరించడం వల్ల ఆహార పరిశుభ్రత, పోషక విలువలు మరింత మిగతా2లో

## శివరాజ్ సింగ్, చంద్రబాబు, పవన్ చేతుల మీదుగా... ఏపీ నుంచి దేశవ్యాప్తంగా 'వీబీ జీ రామ్ జీ' పథకం ప్రారంభం



**ఏపీలోని రైల్వే కోడూరు నుంచి 'వీబీ జీ రామ్ జీ' జాతీయ పథకం ప్రారంభం**

**కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, చంద్రబాబు, పవన్ చేతుల మీదుగా ఆవిష్కరణ**

**చారిత్రాత్మక ఘట్టానికి వేదికగా నిలిచిన ఏపీ**

ఆంధ్రప్రదేశ్ మరో చారిత్రక ఘట్టానికి వేదికైంది. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకం 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్' (వీబీ జీ రామ్ జీ) ఏపీ నుంచే ప్రారంభమై దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. తిరుపతి జిల్లా రైల్వేకోడూరులో జరిగిన కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ బృహత్తర పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ముక్కవారిపల్లి గ్రామంలో రూ.4.55 లక్షల వ్యయంతో ప్రతిపాదించిన మూడు పనులకు నేతలు శ్రీకారం చుట్టారు. సామాజిక వర్షపు నీటి సంరక్షణ కుంట, మ్యాజిక్ డ్రెయిన్, మొక్కల పెంపకం కార్యక్రమాలను వీబీ జీ రామ్ జీ మిషన్ కింద తొలి పనులుగా ప్రారంభించారు.

# డీజీపీ ఆఫీస్ డీఎస్పీ ఇంట్లో ఏసీబీ కలకలం
## భారీగా బంగారం, వెండి, విదేశీ మద్యం సీజ్!



హైదరాబాద్ మహానగరంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు మరోసారి భారీ సోదాలతో విరుచుకు పడ్డారు. తెలంగాణ డీజీపీ కార్యాలయంలోని కంప్యూటర్స్ విభాగం లో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న భీమ్ రెడ్డి లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. ఆయన ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే నమ్మదగిన సమాచారం, ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఏకకాలంలో రంగంలోకి దిగారుహైదరాబాద్ మిగతా2లో

# హైదరాబాద్ రియల్ ఎస్టేట్.. కొనసాగుతున్న జోరు

- హెచ్ఎండీఏ మోకిల ప్లాట్ల వేలంలో రికార్డ్ స్థాయి ధరలు
- ఈ-వేలం ద్వారా ప్రభుత్వానికి 231 కోట్ల పైగా ఆదాయం
- హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టి
- కొత్త ప్రాజెక్టులు భారీగా పెరుగుతున్నా, అమ్మకాలు స్వల్పంగానే వృద్ధి
- మెట్రో టేకోవర్, విస్తరణపై అధ్యయనానికి ఎస్‌బీఐ క్యాప్స్ నియామకం

2






**విద్యార్థులకు ఉచితంగా ల్యాప్‌టాప్స్, ఏఐ శిక్షణ**

# భారతదేశానికే ఆదర్శం కాబోతోంది తెలంగాణ

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది. అమెజాన్ భాగస్వామ్యంతో ప్రభు త్వ పాఠశాలల్లో , కం ప్యూటేషనల్ థింకింగ్ కోర్సులు ఉచితంగా అందించాలని నిర్ణయించింది. ఇందు కుగాను రాష్ట్రవ్యాప్తంగా 28,000 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చింది. మిగతా2లో



## 'మీ అవినీతిని మాకు అంటించాలని చూస్తున్నారా'
## బీఆర్ఎస్‌పై పొంగులేటి ఫైర్

మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. టెండర్ల విలువకంటే మూడు రెట్లు ఎక్కువ అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారని.. బీఆర్ఎస్ చేసిన అవినీతి బురదను కాంగ్రెస్ ప్రభుత్వానికి అంటించాలని చూస్తున్నారా అంటూ మండిపడ్డారు. చర్చకు వెనకడుగు వేసే సంస్కృతి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. 'గన్‌పార్క్ దగ్గర 2లో

# ఆదివాసీల ప్రగతికి అదనపు తోడ్పాటు అందించండి

రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల సమగ్రాభివృద్ధి, గిరిజన సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర సచివాలయం వేదికగా ఒక కీలక సమావేశం జరిగింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క నేతృత్వంలో ఆదివాసీ, గిరిజన శాసన సభ్యుల బృందం గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని పెండింగ్ సమస్యలు, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రికి ఎమ్మెల్యేలు ఒక సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు.

**-వినతిపత్రం ముఖ్యాంశాలు-**

**అదనంగా 2 వేల ఇందిరమ్మ ఇండ్లు..**

ఏజెన్సీ ప్రాంతాల్లోని నియోజకవర్గాల్లో గృహనిర్మాణ అవసరాలు ఎక్కువగా ఉన్నందున, ప్రతి నియోజకవర్గానికి అదనంగా మరో 2,000 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరారు.

**పోడు భూములకు పట్టాలు - గిరి జల వికాసం..**

సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అర్హులైన గిరిజనుల పోడు భూములకు తక్షణమే పట్టాలు పంపిణీ చేయాలని, దాంతో పాటు గిరిజన రైతులకు సాగు నీరు అందించేలా 'ఇందిర గిరి జల వికాసం' పథకాన్ని క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**ఆశ్రమ పాఠశాలల అప్‌గ్రేడేషన్..**

గిరిజన విద్యార్థులకు ఉన్నత చదువులను చేరువ చేసే క్రమంలో రాష్ట్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. ఐటీడీఏల బలోపేతం.. ఏజెన్సీ ప్రాంతాల్లో పరిపాలనను, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత వేగంగా చేర్చడానికి వీలుగా ఐటీడీఏ లను ఆర్థికంగా, పరిపాలనాపరంగా మరింత బలోపేతం చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సమావేశంలో మంత్రి సీతక్క , అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఉన్నారు. గిరిజన ఎమ్మెల్యేలు తమప్రాంతాల సమస్యలను సీఎంకు వివరిస్తున్న సమయంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, అజారుద్దీన్ కూడా ఈ సమావేశంలో పాల్గొని, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందనే అంశంపై సానుకూలంగా చర్చించారు. గిరిజన ప్రాంతాల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి, నివేదికలోని అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# స్పీడ్ పోస్టులో గంజాయి దందా

భారత తపాలా శాఖకు చెందిన స్పీడ్ పోస్ట్ సేవలను అడ్డంపెట్టుకుని దేశవ్యాప్తంగా గంజాయి సరఫరా చేస్తున్న భారీ అంతరాష్ట్ర ముఠా గుట్టును హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్-న్యూ) అధికారులు రట్టు చేశారు. ఝార్ఖండ్ కేంద్రంగా సాగుతున్న ఈ నెట్‌వర్క్‌కు చెందిన ప్రధాన సూత్రధారిని అరెస్ట్ చేయడంతో పాటు, హైదరాబాద్‌లో గంజాయి కొనుగోలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం, ఝార్ఖండ్‌లోని గిరిడ్ జిల్లాకు చెందిన సత్యం మిశ్రా ఈ ముఠాను నడుపుతున్నాడు. స్థానికంగా లభించే గంజాయిని సేకరించి, 'ఔషధాలు' అని తప్పుడు డిక్లరేషన్‌తో పార్శిళ్లలో ప్యాక్ చేసి, స్పీడ్ పోస్ట్ ద్వారా దేశంలోని 21 రాష్ట్రాలకు పంపేవాడు. వాట్సాప్, సోషల్ మీడియా వేదికల ద్వారా ఆర్డర్లు తీసుకుంటూ, యూపీఐ ద్వారా నగదు స్వీకరించేవాడు. ఈ అక్రమ వ్యాపారం ద్వారా రోజుకు రూ. 1 లక్ష, నెలకు రూ. 30 నుంచి 35 లక్షల వరకు సంపాదిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ముఠా వార్షిక టర్నోవర్ సుమారు రూ. 4 నుంచి 5 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ ముఠాలో సత్యం మిశ్రా సోదరుడు శుభం మిశ్రాతో పాటు మరికొందరు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. ఝార్ఖండ్ నుంచి పంపిన కొన్ని పార్శిళ్లను హైదరాబాద్‌లో అధికారులు అడ్డుకోవడంతో ఈ అక్రమ దందా వెలుగులోకి వచ్చింది. నగరంలో పార్శిళ్లు అందుకున్న సుశాంత్ వ్యాస్, లడ్డా అనే ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు, వారి నుంచి రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై గుడిమల్కాపూర్, ఎస్.ఆర్.నగర్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఈ ఘటన పోస్టల్ సర్వీసుల్లోని భద్రతా లోపాలను ఎత్తిచూపుతోందని, పార్శిళ్లకు తప్పనిసరిగా స్కానింగ్ ప్రక్రియను అమలు చేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ తెలిపారు. డీసీపీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ నేతృత్వంలోని 22 మంది సభ్యుల బృందం ఈ ఆపరేషన్‌ను అత్యంత చాకచక్యంగా పూర్తి చేసింది.

# 'మీ అవినీతిని మాకు అంటించాలని చూస్తున్నారా'.. బీఆర్ఎస్‌పై పొంగులేటి ఫైర్

గురువారం మీడియాతో మాట్లాడుతూ.. టెండర్ల విలువకంటే మూడు రెట్లు ఎక్కువ అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారని.. బీఆర్ఎస్ చేసిన అవినీతి బురదను కాంగ్రెస్ ప్రభుత్వానికి అంటించాలని చూస్తున్నారా అంటూ మండిపడ్డారు. చర్చకు వెనకడుగు వేసే సంస్కృతి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. 'గన్‌పార్క్ దగ్గర మా మంత్రులు గంటసేపు వేచి చూశారు. మీరు తెలంగాణ భవన్‌లో చిట్‌చాట్ పేర్లతో టైమ్ పాస్ చేశారు. మీ గూండాగిరికి భయపడే వాళ్లం కాదు. మీరు ఇలాగే వ్యవహరిస్తే వచ్చేసారి ప్రతిపక్ష హోదా కూడా రాదు' అంటూ వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ అహంకారం, దొరల పోకడతో ప్రజలను పట్టించుకోలేదని మంత్రి విమర్శించారు. బీఆర్ఎస్ నేతల తీరు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. తెలంగాణను ఎలా కొల్లగొట్టారో అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి వివరించారని తెలిపారు. ప్రభుత్వాన్ని రద్దు చేసి ఎన్నికలకు రావాలని మతిభ్రమించి మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. ఐదేళ్లకు ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణ భవన్ వద్ద హైటెన్షన్..

గురుకులాల్లో అవినీతి, రాష్ట్ర అప్పుల అంశాలపై చర్చించేందుకు గన్‌పార్క్‌కు బయల్దేరిన బీఆర్ఎస్ నేత హరీశ్‌రావును తెలంగాణ భవన్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. అనుమతి లేదని ముందుకు వెళ్లనివ్వలేదు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్ కార్యకర్తలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. చర్చకు వెళ్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని హరీశ్‌రావు ప్రశ్నించారు. వాహనాన్ని నిలిపివేయడంతో హరీశ్‌రావు కాలినడకన గన్‌పార్క్‌కు వెళ్లే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. ఈ తొక్కిసలాటలో హరీశ్‌రావు కిందపడిపోయారు. అనంతరం పోలీసులు ఆయన్ను, పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. తమ నేతను అడ్డుకోవడంపై బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. గురుకులాల్లో అవినీతి, రాష్ట్ర అప్పులపై బహిరంగ చర్చకు రావాలని మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, అజారుద్దీన్.. బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, కేటీఆర్‌లకు సవాల్ విసిరారు. గన్‌పార్క్ వద్ద తాము సిద్ధంగా ఉంటామని ప్రకటించారు. దీన్ని స్వీకరించిన హరీశ్‌రావు, తామే అక్కడికి వస్తున్నామని చెప్పారు. చర్చ నుంచి పారిపోవద్దని మంత్రులకు సవాల్ విసురుతూ తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే అనుమతి లేకపోవడంతో పోలీసులు ఆయన్ను గన్‌పార్క్‌కు వెళ్లనీయకుండా అదుపులోకి తీసుకున్నారు.

# హైదరాబాద్ రియల్ ఎస్టేట్.. కొనసాగుతున్న జోరు

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం తన జోరును కొనసాగిస్తోంది. ఒకవైపు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రీమియం ప్లాట్ల వేలాలు, మరోవైపు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ఈ రంగానికి కొత్త ఊపునిస్తున్నాయి. తాజాగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) మోకిలలో నిర్వహించిన ప్లాట్ల ఈ-వేలం విజయవంతం కావడం మార్కెట్లోని సానుకూల ధోరణికి అద్దం పడుతోంది. మోకిల ఫేజ్-3లో భాగంగా 100 నివాస ప్లాట్లకు హెచ్ఎండీఏ నిర్వహించిన ఈ-వేలానికి అద్భుతమైన స్పందన లభించింది. ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి ?231.65 కోట్ల భారీ ఆదాయం సమకూరింది. గజానికి కనీస ధర 50,000గా నిర్ణయించగా, గరిష్ఠంగా ఒక ప్లాటు గజానికి 1,09,500 పలికింది. సగటున గజం ధర 75,640గా నమోదైంది. బంజారాహిల్స్ వంటి అత్యంత ఖరీదైన ప్రాంతాల్లోనూ ప్లాట్ల వేలానికి హెచ్ఎండీఏ నోటిఫికేషన్ జారీ చేయడం, పెట్టుబడిదారుల్లో ఉన్న బలమైన విశ్వాసాన్ని సూచిస్తోంది.

మెట్రో విస్తరణపై కీలక అడుగులు

ఒకవైపు ప్రభుత్వం ప్రీమియం భూముల అమ్మకాల ద్వారా నిధులు సమీకరిస్తుండగా, మరోవైపు నగరంలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-1 టేకోవర్, ఫేజ్-2 విస్తరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కీలక నిర్ణయం తీసుకున్నాయి. దీనిపై సమగ్ర అధ్యయనం చేసేందుకు ఎస్‌బీఐ క్యాపిటల్ మార్కెట్స్ (ఎస్‌బీఐ క్యాప్స్)ను కన్సల్టెంట్‌గా నియమించాయి. "ఎస్‌బీఐ క్యాప్స్ సంస్థ మెట్రో రైల్ ఫేజ్-1 వాల్యుయేషన్, ఫేజ్-2 విస్తరణ, ఇతర సంబంధిత అంశాలపై సమగ్ర అధ్యయనం చేస్తుంది. ఆ నివేదిక ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తదుపరి చర్యలు తీసుకుంటాయి," అని ముఖ్యమంత్రి కార్యాలయం గతంలోనే స్పష్టం చేసింది. ఈ పరిణామం నగర కనెక్టివిటీని మరింత మెరుగుపరచి, రియల్ ఎస్టేట్ అభివృద్ధికి దోహదపడనుంది.

**ఆసక్తికరంగా మారిన మార్కెట్ తీరు**

కోకాపేట్, రాయదుర్గం, నార్సింగి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, మోకిల వంటి పశ్చిమ కారిడార్ ప్రాంతాల్లో మార్కెట్ కార్యకలాపాలు చురుగ్గా ఉన్నాయి. అయితే, ఏప్రిల్-జూన్ త్రైమాసిక గణాంకాలు ఆసక్తికరమైన చిత్రాన్ని చూపిస్తున్నాయి. దేశంలోని ప్రధాన నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో కొత్త గృహ ప్రాజెక్టుల సరఫరా 53 శాతం పెరిగింది. కానీ, అదే సమయంలో ఇళ్ల అమ్మకాలు కేవలం 2 శాతం మాత్రమే వృద్ధి చెందాయి. కొత్త ప్రాజెక్టులు భారీగా వస్తున్నప్పటికీ, అమ్ముడుకాని ఫ్లాట్ల సంఖ్య పెరగడం ఒక సవాలుగా మారింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 80,000కు పైగా యూనిట్లు అమ్ముడుపోకుండా ఉన్నాయని అంచనా. ఈ నేపథ్యంలో, కొనుగోలుదారులు ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతోంది. తెలంగాణ రెరా నిబంధనలు, ప్రాజెక్టుల పారదర్శకత కొనుగోలుదారులకు భరోసా ఇస్తున్నాయి. కమర్షియల్ విభాగంలో కూడా ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్‌లు, కో-వర్కింగ్ సెంటర్లకు డిమాండ్ బలంగా ఉంది. మొత్తం మీద, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ప్రభుత్వ వ్యూహాత్మక అడుగులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పుణ్యమా అని నిలకడగా వృద్ధి చెందుతున్నప్పటికీ, కొనుగోలుదారులు తమ అవసరాలకు తగిన ప్రాజెక్టులను జాగ్రత్తగా ఎంచుకుంటున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం... టీచర్లకూ మధ్యాహ్న భోజనం

ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఉపాధ్యాయులకు కూడా వర్తింపజేయాలని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థులకు అందజేసే భోజనం నాణ్యతను పెంచడంతో పాటు, పర్యవేక్షణను మెరుగుపరిచి జవాబుదారీతనాన్ని పటిష్ఠం చేసేందుకే ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పీఎం-పోషణ్ (మధ్యాహ్న భోజనం) పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులకు పౌష్టికాహారం అందుతోంది. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా అదే భోజనాన్ని స్వీకరించడం వల్ల ఆహార పరిశుభ్రత, పోషక విలువలు మరింత మెరుగవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఉపాధ్యాయుల ప్రత్యక్ష పర్యవేక్షణ ఫలితంగా ఈ పథకం మరింత సమర్థవంతంగా అమలవుతుందని అధికారులు ఆశిస్తున్నారు.

## బోడుప్పల్‌లో భూ పోరాటం..

తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ శివారులోని బోడుప్పల్‌లో గురువారం ఆమె నిరసన కార్యక్రమం నిర్వహిస్తుండగా ఈ పరిణామం చోటుచేసుకుంది. కవితతో పాటు పలువురు తెలంగాణ జాగృతి నేతలు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చడం లేదని కవిత ఆరోపించారు. ఉప్పల్ భగాయత్ వంటి ప్రాంతాల్లో ఉద్యమకారులకు భూములు కేటాయించడంలో ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని, ఇచ్చిన హామీలను విస్మరిస్తోందని ఆమె విమర్శించారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆమె ఈ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఆందోళన సందర్భంగా పోలీసులు, నిరసనకారుల మధ్య స్వల్ప వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. అనంతరం కవితను, ఇతర నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్టుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## భారతదేశానికే ఆదర్శం కాబోతోంది తెలంగాణ

అలాగే విద్యార్థులకు ఉచితంగా 2,000 ల్యాప్‌టాప్‌ల ఇచ్చేందుకు సిద్ధమైంది. తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. సాంకేతిక ప్రపంచంలో దూసుకుపోతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ఇకపై ప్రభుత్వ స్కూళ్ల క్లాస్‌రూమ్‌లలోకి తీసుకువస్తోంది. గ్లోబల్ టెక్ దిగ్గజం అమెజాన్ భాగస్వామ్యంతో రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఒక వినూత్న ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీని ద్వారా 6వ తరగతి నుంచి 9వ తరగతి చదువుతున్న సుమారు 10 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతి ఏటా ఉచితంగా ఏఐ అక్షరాస్యత, కంప్యూటేషనల్ థింకింగ్ కోర్సులను బోధించనున్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా, ప్రభుత్వ విద్యార్థులను భవిష్యత్తు సాంకేతికతకు సిద్ధం చేయడమే ఈ ప్రాజెక్ట్ యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం కోసం స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్(రాజజు=ు) ప్రత్యేకంగా ఒక ఏఐ పాఠ్యప్రణాళికను రూపొందించింది. నాన్‌ప్రాఫిట్ ఆర్గనైజేషన్ పిజామ్ ఫౌండేషన్ సహకారంతో కోడ్‌మిత్ర అనే ఎడ్‌టెక్ ప్లాట్‌ఫారమ్ ద్వారా విద్యార్థులకు ఈ డిజిటల్ పాఠాలు అందుబాటులో ఉంటాయి. ప్రతి విద్యార్థికి ఏడాదికి 25 గంటల పాటు ప్రత్యేక ఏఐ శిక్షణ లభిస్తుంది. ఇందులో భాగంగా సమస్యలను సులభంగా పరిష్కరించడం, డేటా ప్యాటర్న్స్ గుర్తించడం, నిజజీవితంలో ఏఐ అప్లికేషన్ల వాడకం వంటి అంశాలపై ప్రాక్టికల్ అవగాహన కల్పిస్తారు. ఈ డిజిటల్ విద్యా విప్లవాన్ని విజయవంతం చేయడానికి ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 28,000 మందికి పైగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు విద్యాశాఖ ప్రత్యేక శిక్షణ ఇచ్చింది. కేవలం పాఠాలకే పరిమితం కాకుండా, ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు అమెజాన్ సంస్థ భారీగా డిజిటల్ పరికరాలను సమకూరుస్తోంది. రాష్ట్రంలోని 93 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు 152 అర్బన్ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు కలిపి దాదాపు 2,000కు పైగా ల్యాప్‌టాప్‌లను ఉచితంగా అందజేస్తున్నారు. దీనివల్ల కంప్యూటర్లు అందుబాటులో లేని పేద విద్యార్థులకు కూడా సాంకేతికతపై పట్టు సాధించే అవకాశం లభిస్తుంది. దేశంలోనే ఇంత భారీ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల సిలబస్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను చేర్చిన తొలి రాష్ట్రాలలో ఒకటిగా తెలంగాణ నిలిచింది. డిజిటల్ విభజనను తగ్గించి, ప్రభుత్వ స్కూల్ పిల్లలను గ్లోబల్ లీడర్లుగా మార్చే ఈ ప్రయత్నంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

## డీజీపీ ఆఫీస్ డీఎస్పీ ఇంట్లో ఏసీబీ కలకలం..

ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఏకకాలంలో రంగంలోకి దిగారుహైదరాబాద్ మహానగరంలో అవినీతి నిరోధక శాఖ (ూజదీ) అధికారులు మరోసారి భారీ సోదాలతో విరుచుకుపడ్డారు. తెలంగాణ డీజీపీ కార్యాలయంలోని కంప్యూటర్స్ విభాగంలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న భీమ్ రెడ్డి లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. ఆయన ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే నమ్మదగిన సమాచారం, ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఏకకాలంలో రంగంలోకి దిగారుహైదరాబాద్ నగరంలోని తారామతి బారామతి ప్రాంతంలో ఉన్న భీమ్ రెడ్డి లగ్జరీ విల్లాతో పాటు, ఆయనకు సంబంధించిన సన్నిహితులు, బంధువుల ఇళ్లే లక్ష్యంగా సుమారు పది ప్రాంతాల్లో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. గురువారం (జూలై 02) ఉదయం నుంచే ప్రత్యేక బృందాలు ఈ తనిఖీల్లో పాల్గొన్నాయి. ఇప్పటివరకు జరిగిన సోదాల్లో భీమ్ రెడ్డి నివాసం నుండి భారీగా అక్రమ ఆస్తులను అధికారులు గుర్తించారు. ఆయన ఇంట్లో పెద్ద ఎత్తున బంగారు, వెండి ఆభరణాలతో పాటు వెండి బిందెలను కూడా ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు నిబంధనలకు విరుద్ధంగా ఇంట్లో నిల్వ ఉంచిన భారీ మొత్తంలో విదేశీ మద్యం బాటిళ్లను సైతం అధికారులు కనుగొన్నారు. పలు కీలకమైన ల్యాండ్ డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్న అధికారులు, వాటి విలువను లెక్కగట్టే పనిలో పడ్డారు. సోదాలు ఇంకా కొనసాగుతుండటంతో, భీమ్ రెడ్డి అక్రమాస్తుల విలువ మరిన్ని కోట్ల రూపాయల్లో తేలే అవకాశం ఉందని ఏసీబీ వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటన పోలీస్ శాఖలో తీవ్ర కలకలం రేపుతోంది.

# శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్‌లో ముమ్మరంగా రోడ్డు పనులు!



### కమిషనర్ చల్లా ఓబులేసు చొరవపై
### కాలనీ వాసుల హర్షం
### అర్జీ ఇచ్చిన రెండ్రోజుల్లోనే స్పందన..
### సమస్యల పరిష్కారానికి హామీ

**నందిపత్రిక కర్నూలు బ్యూరో** స్థానిక శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్ కాలనీలో ఎన్నాళ్లో ఎదురుచూస్తున్న రోడ్డు పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. కాలనీ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై మున్సిపల్ కమిషనర్ శ్రీ చల్లా ఓబులేసు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

**రెండ్రోజుల్లోనే స్పందన.. అధికారులకు ఆదేశాలు!** గత రెండు రోజుల క్రితం కాలనీ వాసులంతా కలిసి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ చల్లా ఓబులేసు గారికి ఒక అర్జీని సమర్పించారు. కాలనీలో రోడ్ల దెబ్బతిని ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్.. ఏమాత్రం ఆలస్యం చేయకుండా, కాలనీ వాసుల కష్టాలను స్వయంగా పరిగణనలోకి తీసుకుని, వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ ఆదేశాలతో రంగంలోకి దిగిన అధికారులు ఈరోజు నుంచే రోడ్డు నిర్మాణ పనులను ముమ్మరంగా మొదలుపెట్టారు.

**కుక్కల బెడదకు చెక్.. వీధి దీపాల ఏర్పాటుకు హామీ!**

రోడ్డు పనులతో పాటు కాలనీలో తీవ్రంగా ఉన్న మరికొన్ని సమస్యలను కూడా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా, వాటికి కూడా తక్షణ పరిష్కారం లభించింది. కుక్కల బెడద నివారణ: కాలనీలో కుక్కల సంచారం ఎక్కువగా ఉండి ఇబ్బంది పెడుతున్నాయని చెప్పిన వెంటనే, మున్సిపల్ సిబ్బంది రంగంలోకి దిగి ఆ సమస్యను పరిష్కరించారు. వీధి లైట్ల ఏర్పాటు: కాలనీలో చీకటి సమస్యను తొలగించేందుకు, ఈ వారంలోనే వీధి లైట్ల (స్ట్రీట్ లైట్స్) ఏర్పాటు పనులను కూడా ప్రారంభిస్తామని కమిషనర్ గారు కాలనీ వాసులకు నమ్మకమైన హామీ ఇచ్చారు.

**కమిషనర్‌కు కాలనీ వాసుల కృతజ్ఞతలు** సమస్యను విన్నవించిన వెంటనే మెరుపు వేగంతో స్పందించి, పనులు ప్రారంభించేలా చేసిన మున్సిపల్ కమిషనర్ శ్రీ చల్లా ఓబులేసు గారికి శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్ కాలనీ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సమస్యల పట్ల ఇంతటి నిబద్ధతతో పనిచేసే అధికారి ఉండటం తమ కాలనీ వాసుల అదృష్టమని కొనియాడారు.



# చిన్నారి 'నిత్విక' హంతకురాలిని కఠినంగా శిక్షించాలి:

### విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ పార్వతమ్మ
### మంత్రులకు వినతిపత్రాలు సమర్పణ
### బాధిత విశ్వబ్రాహ్మణ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి



**నంది పత్రిక కల్లూరు** పులివెందుల నియోజకవర్గం, లింగాల మండలం, లోపత్నుతల గ్రామంలో నాలుగేళ్ల చిన్నారి నిత్వికను అత్యంత కిరాతకంగా హత్య చేసిన స్వాతిరెడ్డికి యావజ్జీవ కారాగార శిక్ష పడేలా చూడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి కమ్మరి పార్వతమ్మ డిమాండ్ చేశారు. గురువారం మంగళగిరిలోని రాష్ట్ర టీడీపీ కార్యాలయంలో జరిగిన "ప్రజా పరిష్కార వేదిక" కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారి హత్య ఉదంతాన్ని తీవ్రంగా ఖండిస్తూ.. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి, అలాగే హోం శాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత కార్యాలయ అడిషనల్ పీఎస్ సాయికుమార్ వారికి ఆమె వినతిపత్రాలు సమర్పించారు.

**బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి..** బాధిత పేద విశ్వబ్రాహ్మణ కుటుంబమైన నాగవేటి రామాచారి, సుజన దంపతులకు ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని పార్వతమ్మ కోరారు. కిరాతక హత్యకు గురైన చిన్నారి కుటుంబం తీవ్ర ఆవేదనలో ఉందని, ప్రభుత్వం తరపున ఆ కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

**అన్యాయం జరిగితే సహించేది లేదు!**"కూటమి ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాలకు ఎక్కడ అన్యాయం జరిగినా సహించేది లేదు. బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు మా కార్పొరేషన్ తరపున అండగా ఉండి పోరాడతాం" అని చైర్‌పర్సన్ పార్వతమ్మ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు తిరువళ్ళూరు పద్మావతమ్మ, కర్రి శేషగిరిరావు (చిన్నా), మోతటక వీరాచారి, తునికిపాటి శివ, కొత్తపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# బాల్య వివాహాలను ప్రోత్సహిస్తున్న డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి ని తక్షణమే సస్పెండ్ చేయాలి





### -బాల్య వివాహాలను అరికట్టడంలో
### విఫలమైన ఐసీడీఎస్ శాఖ

**కర్నూలు . జూలై 02 . (నంది పత్రిక ):**బాల్య వివాహాలను ప్రోత్సహిస్తున్న డిసిపిఓ శారదను తక్షణమే సస్పెండ్ చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాదాపు 8 సంవత్సరాలు పైగా జిల్లాలో డిసిపిఓ గా పనిచేస్తున్న శారదపై అనేక ఫిర్యాదులు ఉన్నాయి. బాల్య వివాహాలను ప్రోత్సహిస్తున్న శారదను సస్పెండ్ చేయాలని ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాల క్రితం ధర్నా చేయడం జరిగింది. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన 13 సంవత్సరాల మైనర్ బాలిక కు వివాహం జరిగిందని,అందుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఇచ్చినా కూడా ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆమె అన్నారు. బాల్య వివాహాలు జరుగుతున్నాయి అని సమాచారం ఇచ్చినా ఐసీడీఎస్ శాఖాఅధికారులుస్పందించకపోవడం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు ఒత్తిడి చేస్తే వివాహం జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి తప్పుడు రిపోర్టులను రాసి అక్కడ బాల్య వివాహాలు జరగలేదని చెప్పడం పరిపాటి అయింది. ఈ విషయమై మహిళా ఐక్య వేదిక జిల్లా ఉన్నతాధికారులకు లిఖిత పూర్వకంగా శారద మీద ఫిర్యాదు చేసిన జిల్లా అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరించడంతో శారదకు మరింత ప్రోత్సాహం దొరికిందని ఆమె తెలిపారు. గత వారం రోజుల క్రితం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం గుడుంబాయి తండా గ్రామంలో ఒక మైనర్ అమ్మాయి వివాహం జరుగుతుందని స్థానికులు సమాచారం ఇచ్చినప్పటికీ వివాహాన్ని ఆపలేక పోయినది. పైగా స్కూల్ టీ.సీ, మరియు జనన ధృవీకరణ పత్రాలు అన్నీ చూసిన తర్వాత కూడా ఆ వివాహాన్ని సమర్థిస్తూ ఆమె మాట్లాడటం శోచనీయం. శారద తీరుపై జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారిగా మైనర్ బాలిక వివాహాన్ని సమర్థిస్తూ మాట్లాడినందుకు తక్షణమే ఆమెను సస్పెండ్ చేయాలని విజయలక్ష్మీ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఆమె తెలిపారు.



# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు పజలు సహకరించాలి

### రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఎస్.ఐ.ఆర్ (ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) కు ప్రజలందరూ సహకరించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందులో కులం, మతంతో సంబంధం లేదని, అందరూ ఈ కార్యక్రమంలో బి.ఎల్.ఓలకు సహకరించి వివరాలు అందజేయాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ ఏ ఒక్క కులానికి, మతానికి మినహాయింపు కాదన్నారు. కావున నిర్దిష్ట గడువులోగా ప్రతి ఓటరు తమ వివరాలు బి.ఎల్.ఓలకు అందజేయాలని ఆయన కోరారు. అధికారులు సైతం ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల లో విభాగాల అభివృద్ధి పనుల పరిశీలించిన సూపరింటెండెంట్ డా కె.వెంకటేశ్వర్లు

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు గురువారం ఆసుపత్రిలోని పలు విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. తనిఖీల్లో భాగంగా, ఆసుపత్రిలోని డైట్ (డైట్ ) విభాగంలో ప్రస్తుతం జరుగుతున్న మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. రోగులకు అందించే ఆహార నాణ్యతలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, డైట్ విభాగానికి సంబంధించిన ఆధునీకరణ పనులను అత్యంత వేగంగా మరియు నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అక్కడి సిబ్బందిని, ఆదేశించారు. పలు వార్డుల్లో రోగుల సౌకర్యార్థం పునర్నిర్మిస్తున్న బాత్ రూమ్ పనులను సూపరింటెండెంట్ స్వయంగా పరిశీలించారు. రోగులకు ఇన్ఫెక్షన్లు సోకకుండా ఉండేందుకు వార్డుల్లోని వాష్ రూమ్‌లను నిరంతరం శుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ తో పాటు సి.ఎస్.ఆర్.ఎం.ఓ డా పి. పద్మజ డిప్యూటీ సి.ఎస్.ఆర్.ఎం.ఓ డా వి. పద్మజ, డా వెంకటరమణ అసోసియట్ ప్రొఫెసర్ డా రామాంజనేయులు మరియు ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

### విద్యను కాషాయకరణ కార్పొరేటీకరణ
### ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా
### పోరాటాలు నిర్వహించాలి
### విద్యా వ్యాపారానికి వ్యతిరేకంగా
### పోరాటాలు నిర్వహించాలి
### రెండవ రోజు ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి
### విద్యా వైజ్ఞానిక రాజకీయ
### శిక్షణ తరగతులు

**కర్నూల్ సిటీ నందు పత్రిక** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు కర్నూలు నగరంలో టిజిఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించుకోవడం జరిగింది. ఈ శిక్షణ తరగతులలో రెండవ రోజు జాతీయోద్యమం వివిధ స్రవంతులు అనే అంశం పైన కామ్రేడ్ చలసాని వెంకట రామారావు విప్లవకర పార్టీ అవశ్యకత పార్టీ నిర్మాణం అంశాలపై కామ్రేడ్ రామాంజనేయులు తరగతులు బోధించారు.. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామాంజనేయులు మరియు సిపిఐ రాష్ట్ర నాయకులు చలసాని వెంకట రామారావు మాట్లాడుతూ భారతదేశాన్ని బ్రిటిష్ పాలకులు పరిపాలిస్తున్న తరుణంలో ఈ దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని ఎలిగెత్తి చాటి నినాదించి పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ అని తెలియజేశారు. స్వాతంత్ర పోరాటంలో విద్యార్థి యువత నాయకత్వం అవసరమనేటువంటి భావనతో ఆ రోజుల్లో ఈ దేశ స్వతంత్రం కోసం దేశం నలమూలల నుంచి విద్యార్థి లోకం బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిందని అందులో అగ్రభాగాన ఏఐఎస్ఎఫ్ నిలబడిందని తెలిపారు. ఈ దేశాన్ని కొన్ని సంవత్సరాలుగా పాలించిన బ్రిటిష్ తెల్ల దురలను తరిమికొట్టిన ఘనత ఏఐఎస్ఎఫ్ కి ఉన్నదని, నాటి స్ఫూర్తితో నేడు ఈ దేశంలో రాష్ట్రంలో విద్యను పూర్తిగా కాషాయీకరణ ప్రైవేటీకరణ కార్పొరేట్ కరణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువెళుతున్నాయని దానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం అనుకుంటే సాధించినది ఏదీ లేదని విద్యను అందని ద్రాక్ష లాగా కార్పొరేట్ కరణ రూపంలో దోపిడీ జరుగుతుందని విద్య వ్యాపారం దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ పుస్తకాల వ్యాపారం రకరకాల పేర్లతో అక్షరాలపై లక్షల రూపాయల వ్యాపారం చేస్తున్నారని దానికి వ్యతిరేకంగా రాష్ట్ర విద్యార్థి లోకం పోరాటాల నిర్వహించాలని తెలిపారు.. ఈ నాలుగు రోజులపాటు జరిగిన శిక్షణ తరగతులలో ప్రొఫెసర్లు చెప్పిన పలు అంశాలను తెలుసుకొని రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగా సమస్యల పైన పోరాటాలు నిర్వహించాలని విద్యార్థుల లోకానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వలరాజు నాసర్ జి రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సాబీర్ ఫణీంద్ర మస్తాన్ కుళ్లాయిస్వామి సాయికుమార్ నాగభూషణం చలపతి రాష్ట్ర గర్ల్స్ కోకన్వీనర్ యామిని షణ్ముఖ ప్రియా కర్నూలు జిల్లా అధ్యక్షులు సోమన్న జిల్లా ఆఫీస్ బేరర్స్ రంగసామి శరత్ వీరేష్ అశోక్ అభి పాల్గొన్నారు.



# ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి-ఏబీవీపీ



**నంద్యాల ప్రతినిధి. జూలై 02 . (నంది పత్రిక ):**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, నంద్యాల నగరంలోని, లలితా నగర్ సమీపంలో గల, శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూలు నందు అల్లూరి సీతారామరాజు జయంతిని కార్యక్రమాన్ని ఘనంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కన్వీనర్ లక్ష్మీనరసింహ మాట్లాడుతూ, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జీవితంలోని ముఖ్య ఘట్టాలను, మరియు సీతారామరాజు ని మనం ఎందుకు ఆదర్శంగా తీసుకోవాలి ? ఆయననుండి మనం ఏం నేర్చుకోవాలి ? నడవడిక ఎలా ఉండాలి ? అనే అంశాల మీద ప్రసంగించడం జరిగింది. ఇలాంటి గొప్ప నాయకుల జీవిత గాథలను మనమందరం ఆదర్శంగా తీసుకొని, అఖండ భారత్ దిశగా అడుగులు వేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల నగర కన్వీనర్ మనేష్ నాయుడు, పార్థ పలువురు పాల్గొన్నారు.

# ఇన్చార్జి నియామకంలో నిర్లక్ష్యం

## కలెక్టర్ గారూ! చర్యలు తీసుకోండి

**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 2:** బండి ఆత్మకూరు మండలానికి ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో నియామకంలో జిల్లా అధికారులు ప్రదర్శిస్తున్నారు. ఇక్కడ డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేస్తున్న అన్నం పురుషోత్తం గత నెల 11వ తేదీన అనారోగ్య కారణంగా సెలవులో వెళ్లిపోయారు. తాను సెలవులో వెళ్ళిపోతున్నట్లు జిల్లా ఇన్చార్జి డిపిఓ కు సెలవు లేఖను సమర్పించి వెళ్లిపోయారు. డిప్యూటీ ఎంపీడీవో సెలవు పై వెళ్ళిపోయి 20 రోజులు పైపడుతున్నప్పటికీ ఇంతవరకు ఇంచార్జి డిప్యూటీ ఎంపీడీవో నియామకం జరగలేదు. పురుషోత్తం డిప్యూటీ ఎంపీడీవో తో పాటు. నారాయణపురం, చిన్నదేవలాపురం, లింగాపురం గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తూ ఉండేవారు. ఈ గ్రామాలలో సైతం ఇన్చార్జి స్పెషల్ ఆఫీసర్ ను నియమించలేదు. ఈ మూడు గ్రామాలలో స్పెషలాఫీసర్ లేకపోవడంతో, తమ సమస్యలను ఎవరికి చెప్పాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇన్చార్జి ఎంపీడీవో లేకపోవడంతో మండలంలో పరిపాలన గాడి తప్పుతూ ఉంది. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ వెంటనే చర్య తీసుకుని ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో నియమించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తూ ఉన్నారు.



# అభివృద్ధిలో అసమానతలను అరికట్టాలి,పన్నులు చెల్లించే ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలి: సిపిఎం




**నంది పత్రిక ఆత్మకూరు...** చిన్నపాటి సమస్యలపై నెలల తరబడి తిరగాలా సమస్యలు ఎప్పుడు పరిష్కరిస్తారు త్రాగునీరు రోడ్లు కాల్వలు పార్కుల సమస్యపై అధికారులు వెంటనే స్పందించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. యేసు రత్నం,పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్,సీనియర్ నాయకులు ఎం. రజాక్లు కోరారు. సిపిఎం పార్టీ నిర్వహించిన పాద యాత్రలో భాగంగా వచ్చిన సమస్యల పరిష్కారానికి సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బేబీ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి. రామ్ నాయక్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో 24 వార్డులు ఉన్నాయి, ఇప్పుడు కొత్తగా 32 వార్డులు అయ్యాయి. దాదాపు 60 వేల జనాభా ఉన్నారు. రోజురోజుకు పెరుగుతున్న కాలనీలకు అనుగుణంగా కాలనీ లు అభివృద్ధి చెందడం లేదు. పట్టణములో పలు వీధులలో బోరింగులు మర మత్తులకు నోచుకోక దిష్టిబొమ్మలను తలపిస్తున్నాయని, పట్టణంలో పార్కు ఏర్పాటు చేయాలని, వ్యవసాయ కార్మికులకు పట్టణంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని,ఏడాదికి 15% ఇంటి పన్నులు పెంచడంలో చెల్లించడం ఆలస్యమైతే వడ్డీ విధించడంలో సమానతలు పాటిస్తూ అభివృద్ధిలో మాత్రం అసమానతలు జరుగుతున్నాయని వాటిని అరికట్టి పన్నులు చెల్లించే పట్టణ ప్రజలకు కనీస సౌకర్యాలను కల్పించాలని త్రాగునీరు పారిశుద్ధ్యం రోడ్లు కాలువలను శుభ్రం చేయడం పార్కు సమస్యను పరిష్కరించాలని చిన్నచిన్న సమస్యల పై నెలల తరబడి మున్సిపల్ ఆఫీసు చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సమస్యలు ఎప్పటిలోగా పరిష్కరిస్తారో చెప్పాలని కమిషనర్ ను ప్రశ్నించారు. తన పరిధిలోని సమస్యలను తానే స్వయంగా పర్యటించి సమస్యలకు పరిష్కారానికి చర్యలు చేపడతానన్నారు.. పట్టణంలో 10 మినీ వాహనాలను ఏర్పాటు చేసి పట్టణంలో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించి ప్రజల ఆరోగ్యం కార్మికుల ఉపాధిని కాపాడాలని, పట్టణంలో దోమల నివారణకు ఫాగింగు చేపట్టాలని కోరారు. పారిశుధ్యం మెరుగుపరిచేందుకు పెరుగుతున్న కాలనీలకు అనుగుణ మున్సిపల్ కార్మికుల సంఖ్యను పెంచాలని అర్హులైన పేదలందరికీ పెన్షన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పి. సుధాకర్,పట్టణ నాయకులు ఏ.సురేంద్ర, ఇస్మాయిల్, సద్దాం హుసేన్,వీరన్న, ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు దినేష్,మండల నాయకులు వెంకట్, గురప్ప,, పాల శివుడు,కిరణ్, అంబయ్య, సామెలు, జబివుల్లా, ముర్తుజా, పెద్ద ముర్తుజా,నూర్,హుసేని, గణపతి, రైట్ బాషా, మియాస, ప్రతాప్,మల్లేష్, వెంకటేశ్వర్లు తో పాటు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సార్ పేరుతో ఓటర్ల తొలగింపుకు బారీ కుట్ర

- కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి విద్యా వైద్యం
- అయోధ్యా రామాలయం పేరుతో కోట్లు దండుకుంది ఎవరు ?
- బీజేపీ పాలిత రాష్ట్రాలలో 80 రకాల పేపర్ లీకేజీలు
- అమరావతి పేరుతో లక్షల కోట్ల అప్పులు
- సీపీఐ ఆద్వర్యంలో ఆగస్టు 6 నుండి 15 వరకు పాదయాత్రలు
- పాస్ పోర్ట్ కు విలువ లేదా - ఆర్ఎస్ఎస్ సభ్యత్వం ఉంటే గుర్తింపు సరిపోతుందా ?
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య




**కర్నూల్ సిటీ, నంది పత్రిక** సార్ పేరుతో బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షపార్టీలకు అనుకూలమైన ఓట్లు తొలగించేందుకు కుట్రలు చేస్తుందని దీని వలన అర్హులైన లక్షలాది మంది ఓట్లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య విమర్శించారు. గురువారం టీజీఆర్ ఫంక్షన్ హాలులో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న సార్(యస్ .ఐ .ఆర్ ) ఓటర్ల ప్రక్రియ కనీసం ఫారం పూర్తి చేయాలేని బీఎల్ఎలను నియమించడం దారుణమన్నారు. గ్రాము సభల్లో అవగాహన కల్పించడంలో విఫలం చెందారని దీని వలన ఎంతో మంది అర్హులైన ఓటర్లకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటి వరకు ఇచ్చిన సమయం నరిపోవడం లేదని కనీసం మూడుమాసాలు అయినా గడువును పొడిగించి, కర్నాటక రాష్ట్రంలో మంత్రి వర్గం 14 అంశాలపై ప్రతిపాదనలు చేసిందని, మనరాష్ట్రంలో కూడా అటువంటి అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర విదేశాంగ భారత హై కమీషన్ ఇచ్చిన గుర్తింపు పాస్ పోర్టు నేడు గుర్తింపుకు సరిపోదని చెప్పడం విడ్డూరంగా ఉందని అది పొందాలంటే అనేక పరీక్షలు, విచారణలు దాటుకుని వస్తే తప్ప రుజువు అయ్యో పరిస్థితిలేదని అటువంటి పాస్పోర్టు నేడు గుర్తింపుకు సరిపోదని చెప్పడం బాధాకరమున్నారు. ఆధార్, రేషన్, ఓటరు, పాన్, పాస్పోర్ట్ లాంటివి ఆదారాలు సరిపోవడం లేదని చెప్పడం బాధాకరమని దేశంలో ఆర్ఎన్ఎన్ సభ్యత్వం ఉంటే గుర్తింపు సరిపోతుందా అని ఆయన ఎద్దేవ చేశారు. భారత దేశంలో 20 కోట్ల మందిని ప్రజల పుట్టిన తేదీలు చెప్పాలని ఓటర్ల జాబితాలో అడగడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పెద్దలు వరికోతల అప్పుడు, కడుపులో పడ్డారని, కొర్రకోతల అప్పుడు పుట్టాడని ఇలాంటి గుర్తింపులు తప్ప వేరొక తారీకు చెప్పలేని పరిస్థితిలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలుఉన్నారన్నారు, అమ్ముులు తాతయ్యల పుట్టిన రోజులు చెప్పాలనడం దారుణదున్నారు. అయోద్యా రామాలయం చెందిన 1400 కోట్ల రూపాయలు ఎలాంటి రసీదులు లేకుండా వసూళ్ల కు పాల్పడ్డారని విదర్శించారు. పేరుతో హిందూవుల నుండి రామాలయం విగ్రహం ఏర్పాటు చేయాలని 14 వందల కోట్లాది రూపాయలు దోచుకున్న పెద్దలు ఎవరో తేల్చాలని ఆయన కోరారు. 12 సంవత్సరాల బీజేపీ పాలనలో 80 రకాల టెట్, నీట్ లాంటి పరీక్ష పేపర్లు లీకేజీలు అయ్యాయని, ముఖ్యంగా బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇటువంటి లీకేజీలు జరగడం సిగ్గుచేటన్నారు. దీని వలన లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురిఅయ్యారని అవేధన వ్యక్తం చేశారు. నేడు దేశంలో విద్యా, వైద్యం కార్పొరేట్ శక్తుల్లోకి పోయిందన్నారు. విద్య పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయాలు' కార్పొరేట్ కాలేజీలు దోచుకుంటున్నాయని విదర్శించారు. రాజదాని అమరావతి పేరుతో లక్షల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేస్తూ రాష్ట్రాని అప్పుల అంద్రగా మారుస్తుందని విమర్శించారు. నిత్యావసర వస్తువులు ముఖ్యంగా గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యాదనర సరుకులు యుద్ధాల కారణంగా దేశంలో ఇష్టాను సారంగా పెంచడం వలన సామాన్య మద్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారని వెంటనే ధరలు నియంత్రించి మోసాలకు పాల్పడుతున్న వ్యాపారస్తులపై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. నేడు ప్రతిపక్ష నేత జగన్ మావిగన్ పేరుతో విమర్శలు చేయడం మాని రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన నోరు విప్పాలని కోరారు. రాష్ట్ర బడ్జెట్, కేంద్ర నహకారంతో ఎలాంటి అప్పులు చేయకుండా రాజధాని నిర్మించాలని, విభజన సందర్భంగా కేంద్రం ఇచ్చిన హామీ మేరకు కేంద్రం నుండి ప్రత్యేక ప్యాకేజ్ తీసుకు వచ్చిన రాజదాని నిర్మించి ప్రజలపై ఎలాంటి భారం లేకుండా కృషిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు సీపీఐ తరుపున విజ్ఞాప్తి చేస్తున్నామన్నారు.డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ భక్తి పేరుతో జడలు వేసుకుని గుళ్ల గోపురాలు కడగడం తప్పా మరో పని చేయడం లేదని ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి కరువు ప్రాంతాలను గుర్తించి వలసలు వెళ్ళకుండా ప్రత్యేక నిధులు కేటాయించి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగస్టు 6నుండి 15 వరకు సీపీఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగగా పాదయాత్రలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. 6 తేదీన జపాన్ దేశంపై అనుబాంబు వేసి నా సంఘటన (హిరిసీమ,నాగసాకి డే) పురస్కరించుకొని శాంతియుతంగా చేపట్టాలని ఉద్దేశంతో 6 నుండి15వ తేదీన స్వాతంత్ర దినోత్సవ వేడుకల వరకు దేశవ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కలిగించి సెప్టెంబరు 1న

చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నాదుని, ఈ కార్యక్రమానికి మన రాష్ట్రం నుండి 2వేల మంది డిల్లీకి వెళ్ళి ఎన్డీఏ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలపై పెద్దఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె రామాంజనేయులు, సీపీఐ జిల్లా సహాయం కార్యదర్శి ఎన్ మునెప్ప, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యుగందర్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి నుబానీ, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని రామారావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జీ చంద్రలేఖర్ ,కె శ్రీనివాసులు, సీపీఐ నగర సహాయ కార్యదర్శి సీ.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విలేకరి జగదీష్ కు నివాళులు అర్పించిన బీజేపీ నాయకులు వేల్పులగోపాల్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలోని ఈనాడు విలేకరి గాజుల బలిజ జగదీష్ కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు వేల్పుల గోపాల్ మాట్లాడుతూ జగదీష్ 64 సం“ బుధవారం రాత్రి శివైక్యం పొందారు నా రాజకీయ ప్రస్థానంలో 2009 బిజెపి కోడుమూరు అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యే పోటి చేసి నప్పటి నుండి ఇప్పటి వరకు నగరంలో నాకు వెను వెంట ఉంటూ స్పందించి ప్రతి కార్యక్రమంలో ను నాకు చేదోడు వాదోడుగా ఉంటూ నేను ఈ స్థితిలో ఉండడానికి ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా నాలుగు మండలాల దినపత్రిక విలేకరులలో జగదీష్ ఒకరు వారి ప్రోత్సాహంతో నేను కోడుమూరు అసెంబ్లీ నందు ప్రతి గ్రామాన ప్రజలు ఈనాడు దినపత్రిక నందు చూసేవిధంగా ప్రోత్సహించారు ఈ స్థితిలో ఉంటున్నానని చెప్పడానికి ఎటువంటి సందేహం లేదు అలాంటి వ్యక్తి ఇక లేరు అనే వార్త విన్న వెంటనే దిగ్బ్రాంతికి గురయ్యాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారికి వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతూన్నా మన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మహేష్ నాయుడు షణ్ముఖఅచారి పరమేష్ రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఏ కోడూరును సందర్శించిన తహసిల్దార్ పద్మావతమ్మ



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 2 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న అయ్యవారు కోడూరు గ్రామాన్ని తాసిల్దార్ పద్మావతమ్మ గురువారం సందర్శించారు. సర్ కార్యక్రమంలో భాగంగా బిఎల్వోలు నిర్వహిస్తున్న పనితీరును తాసిల్దార్ పరిశీలించారు. బండి ఆత్మకూరు మండలం కంటే ఏ కోడూరు గ్రామంలో సర్ ప్రక్రియకు సంబంధించి 10 శాతం మాత్రమే నిర్వహించడం జరిగిందని తాసిల్దార్ పేర్కొన్నారు. సర్ ప్రోగ్రాం కు సంబంధించి దరఖాస్తులయితే గ్రామంలో పంపిణీ చేశారు కానీ, ఫారాలను ఎలా పూర్తి చేయాలో అర్థం కాక నిరక్షరాస్యులు తికమక పడుతున్నారని అన్నారు. ఇక్కడ మహిళా పోలీస్ బి ఎల్ వో గా వ్యవహరిస్తూ ఉండగా, సర్ పోగ్రామ్ మందకొండ గా సాగుతుందన్న విషయం తన దృష్టికి వచ్చిందని అన్నారు. బూత్ ఆఫీసర్ కు సపోర్టింగ్ గా స్టాప్ ను నియమించడం జరిగిందని అన్నారు. సర్వే విషయంలో అలసత్వం వహించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించినట్లు తాసిల్దార్ పద్మావతమ్మ వివరించారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తాసిల్దార్ హెచ్చరించారు.

# బి-సూపరింటెండెంట్గా పదోన్నతి పొందిన ఆర్. రంగస్వామిని అభినందించిన

## కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు రేంజ్ డీఐజీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న ఆర్. రంగస్వామి బి-సూపరింటెండెంట్గా పదోన్నతి పొంది జిల్లా పోలీసు కార్యాలయం కర్నూలుకు బదిలీ అయిన సందర్భంగా గురువారం కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆర్. రంగస్వామికి అభినందనలు తెలియజేసి నూతన బాధ్యతల్లోనూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.

# టెన్త్ లో మండల టాపర్ కి ప్రోత్సాహక బహుమతి



**కాశినాయన జులై 2 (నంది పత్రిక):** కాశి నాయన మండలంలోని వరికుంట్ల కస్తూర్బా పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో మండలంలోని టాపర్ గా నిలిచిన విద్యార్థిని పాలూరి పవిత్ర కు గురువారం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బండి పరిమళ జ్యోతి 10,116/-ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాశి నాయన మండల విద్యాశాఖ అధికారిని నిర్మల మాట్లాడుతూ విద్య అనేది మనిషికి నిజమైన ఆభరణము కష్టపడి చదివితే కృషితో చదివితే విద్య ఉన్నత స్థానానికి తీసుకు వెళుతుంది అని మండల టాపర్ పవిత్రను అభినందించారు . ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ఎస్ఓ పాలెం మెర్సి రాణి, ఉపాధ్యాయునిలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కు సంబంధించి డిజిటైజేషన్, పెండింగ్ మ్యాపింగ్ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** కర్నూలు జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కు సంబంధించి డిజిటైజేషన్, పెండింగ్ మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని, ఎలాంటి అలసత్వం లేకుండా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నిర్దేశిత టార్గెట్లను సకాలంలో పూర్తి చేయని వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.గురువారం ఉదయం జిల్లాలో సర్ ప్రక్రియ ప్రగతిపై ఈ ఆర్వోలు, ఏఈఆర్ఓలతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'బుక్ ఏ కాల్' పెండింగ్ లేకుండా చేయాలని, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 'బుక్ ఏ కాల్' ఫిర్యాదులపై సత్వరమే తగు చర్యలు తీసుకుని పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి బి.ఎల్.ఓ కి కంట్రోల్ రూమ్ ద్వారా ఫోన్ చేసి, నిన్నటి వరకు వచ్చిన అన్ని కాల్స్ యొక్క పెండెన్సీని ఈరోజు రాత్రికి ఖచ్చితంగా 'జీరో' చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.మ్యాపింగ్‌లో పెండింగ్ ఉన్న ప్రక్రియను పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. డిజిటైజేషన్ ప్రక్రియలో వెనుకబడిన ఆదోని, కర్నూలు, పాణ్యం ఏఇఆర్ఓలను వివరణ సమర్పించాల్సిందిగా ఆదేశించారు. నిర్దేశించిన 9% నుండి 10% టార్గెట్‌ను తక్షణమే రీచ్ అవ్వాలని, మ్యాపింగ్ శాతాన్ని పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 10% కన్నా తక్కువ ప్రగతి ఉన్న 71 పోలింగ్ స్టేషన్ల పనితీరును ఈరోజు సాయంత్రానికి ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే 10 నుండి 20% లోపు ప్రగతి ఉన్న పోలింగ్ స్టేషన్లను రేపు సాయంత్రానికి పూర్తిగా క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. ప్రతి అధికారి తమ పరిధిలోని ఏఈఆర్ఓలు, సూపర్‌వైజర్లు మరియు బిఎల్ఓలతో ప్రతిరోజూ ఉదయాన్నే టెలికాన్ఫరెన్స్ (ౠజ) నిర్వహించి, క్షేత్రస్థాయిలో వారి పనితీరును పర్యవేక్షించాలని ఆదేశించారు. హౌస్ టు హౌస్ విజిట్ తప్పనిసరి: బిఎల్ఓలు ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో తప్పనిసరిగా ఇళ్లకు వెళ్లి ఫారాలు సేకరించాలని, దీనివల్ల డిజిటలైజేషన్‌తో పాటు మ్యాపింగ్ ప్రక్రియలో కూడా వేగంగా ప్రగతి సాధించవచ్చని కలెక్టర్ సూచించారు.రాబోయే ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈ సి ఐ) వీడియో కాన్ఫరెన్స్ నాటికి కర్నూలు జిల్లాను మొదటి 4-5 జిల్లాల స్థానంలో నిలబెట్టేలా, అధికారులు రాత్రి పగలు శ్రమించి లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మండల వారీగా పురోగతిపై సమీక్షించారు.టెలి కాన్ఫరెన్స్ లో ఈ ఆర్వోలు, ఏఈఆర్ఓలు పాల్గొన్నారు.

## కర్నూలు నగరానికి చెందిన 100 మంది యువత కాంగ్రెస్ పార్టీలో చేరిక



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరానికి చెందిన వివిధ ప్రాంతాల నుంచి సుమారు 100 మంది యువకులు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ విధానాలు, రాజ్యాంగ పరిరక్షణ కోసం పార్టీ చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై నేడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ ) కర్నూలు అధ్యక్షులు మరియు ఓబీసీ జిల్లా చైర్మన్ అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ మాట్లాడుతూ, యువతే దేశానికి వెన్నెముక అని, కాంగ్రెస్ పార్టీ యువతకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ నాయకత్వ అవకాశాలు కల్పిస్తోందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం ప్రతి యువకుడు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం చేపడుతున్న ప్రజా ఉద్యమాలు, ప్రజల పక్షాన చేస్తున్న పోరాటాల పట్ల విశ్వాసంతో పెద్ద సంఖ్యలో యువత స్వచ్ఛందంగా పార్టీలో చేరడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరింత మంది యువతను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి కర్నూలు నగరంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. పార్టీలో చేరిన యువకులకు కాంగ్రెస్ కండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ ఉపాధ్యక్షులు కోసిగి జిలాని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఓబీసీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేర నియంత్రణ, ప్రజల భద్రతే లక్ష్యం

**రాత్రి వేళల్లో కొనసాగుతున్న విజిబుల్ పోలీసింగ్**
**లాడ్జీలలో ఆకస్మిక తనిఖీలు...**
**ఏటీఎంల వద్ద గట్టి నిఘా**
**రహదారి ప్రమాదాల నివారణకు "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమం**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేరాల నియంత్రణకు అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను తనిఖీ చేస్తూ, ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించే చర్యలు చేపడుతున్నారు. కర్నూలు, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆదోని సబ్‌డివిజన్ల పరిధిలో పోలీసులు కట్టుదిట్టంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. కర్నూలు నగరంలో కర్నూలు టూ టౌన్ సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో బ్లూ కోల్ట్స్, క్యూఆర్టీ పోలీసు బృందాలు విస్తృత తనిఖీలు చేపట్టాయి.నగరంలోని పలు లాడ్జీలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడంతో పాటు ఏటీఎంల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశారు. అదేవిధంగా రహదారి ప్రమాదాల నివారణకు "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు.ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-112 లేదా డయల్-100కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి







**వెలుగోడు జులై 02 నంది పత్రిక:** వెలుగోడు మండల కేంద్రంలోని చెంచు గూడెం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా, గిరిజన బిడ్డల ఉన్నత చదువుల కోసం అన్ని వసతులు కల్పిస్తామని శ్రీశైలం నియోజకవర్గ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర రెడ్డి స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని చెంచు గూడెంలో గురువారం ఆయన విస్తృతంగా పర్యటించి, పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.రూ.2.75 కోట్లతో పీఎం జన్మన్ వంద పడకల హాస్టల్ ప్రారంభం

గిరిజన విద్యార్థుల వసతి సౌకర్యార్థం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్టాత్మక పథకం పీఎం జన్మన్ కింద రూ. 2 కోట్ల 75 లక్షల భారీ వ్యయంతో నూతనంగా నిర్మించిన 100 పడకల వసతి గృహాన్ని (హాస్టల్) ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెంచు గూడెం విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులతో కూడిన వసతి గృహాన్ని అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమన్నారు.

**రూ.40 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల ప్రారంభోత్సవం:** అనంతరం చెంచు గూడెంలో రూ. 40 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గూడెంలోని వీధుల్లో కాలినడకన పర్యటించి స్థానిక గిరిజనులతో ముచ్చటించారు. వారి సమస్యలను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మౌలిక వసతుల కల్పనలో చెంచు గూడెలో మొదటి ప్రాధాన్యత ఇస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు."గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా మా ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రతి ఒక్క గిరిజన బిడ్డకు నాణ్యమైన విద్య, వైద్యం, మెరుగైన రహదారి సౌకర్యాలు అందించడమే మా లక్ష్యం." బుడ్డా రాజశేఖర రెడ్డి, అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసలు గౌడ్, ఈవో బ్రహ్మం నాయక్, టిడిపి మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం, పట్టణ అధ్యక్షులు మోమిన్ రసూల్, క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్, ప్రముఖ నాయకులు మండ్ల శంకర్ రెడ్డి, డాక్టర్ జాకీర్ హుస్సేన్, టైలర్ సయ్యద్, అమీర్ హంజా, వీరభద్రుడు, ఆసార్ వజీర్, బియ్యం ముర్తుజ, బలుసా రాము, సంజీవరాయ ప్రసాద్, బంకు శీను, తెలుగు రమణ, తెలుగు రామాంజనేయులుతో పాటు స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గిరిజన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 1986-87 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఔదార్యం



**నంది పత్రిక ఆత్మకూరు....** ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల 198687 ౹ాజ బ్యాచ్ పూర్వ విద్యార్థులు గత మూడు సంవత్సరాలుగా కొనసాగిస్తున్న సంప్రదాయాన్ని నాలుగో సంవత్సరం కూడా కొనసాగిస్తూ, 202526 విద్యా సంవత్సరంలో నిర్వహించిన ౹ాజ పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నగదు పారితోషికాలు మరియు బహుమతులతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా గవర్నమెంట్ హైస్కూల్‌లో ప్రథమ స్థానం సాధించి 590 మార్కులు పొందిన అనీసా తబస్సుంకు రూ. 5,000, ద్వితీయ స్థానంలో 563 మార్కులు సాధించిన ప్రియ చరణ్కు రూ. 3,000, తృతీయ స్థానంలో 525 మార్కులు సాధించిన జాస్మిన్కు రూ. 2,000 నగదు పారితోషికంగా అందజేశారు. అదేవిధంగా, పూర్వ విద్యార్థి మూర్తుజావలి తన "నేను సైతం" కార్యక్రమం ద్వారా ఈ ముగ్గురు విద్యార్థులకు కొత్త దుస్తులను బహుమతిగా అందించి వారిని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమం ఆత్మకూరు వీజూ1 శ్రీమతి మార్గరెట్,,వీజూ-2 అయూబ్ అహమ్మద్, కొత్తపల్లి వీజూ నాగరాజు, ప్రధానోపాధ్యాయులు శ్రీ దేవానంద్ అధ్యక్షతన, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు పూర్వ విద్యార్థుల సమక్షంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు హెడ్ కానిస్టేబుల్ నూర్ అహమ్మద్, వలిబాష, చిట్యాల రమణరెడ్డి, అంబికా సప్లయర్ రాంమూర్తి, దాదా గార్మెంట్స్ మూర్తుజావలి, విలేఖరి చంద్రశేఖర్, వరాల సాదిక్,౹ాదీ శ్రీధర్, శ్రీరాములు, వరాల యూనుస్, ఉపాధ్యాయులు సలాం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, వచ్చే విద్యా సంవత్సరంలో కూడా ౹ాజ పబ్లిక్ పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించే విద్యార్థులకు నగదు పారితోషికాలు అందించి ప్రోత్సహిస్తామని ప్రకటించారు. కార్యక్రమానికి హాజరైన అతిథులు, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు 198687 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ పాఠశాలపై ఉన్న అభిమానాన్ని చాటుతూ, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు.

## హైదరాబాద్ లో జోగాపూర్ వాసి మృతి

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన గాజుల మల్లేశం కుమారుడు, గాజుల సంతోష్,హైదరాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంగళవారం మృతి చెందాడు. జిహెచ్ఎంసి లారీ ( ఏపీ 20 టి బి 6678 ) వెనుక నుండి డీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు హైదరాబాదులో గత 4 సంవత్సరాలనుండి ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూన్నాడు.

## సీనియర్ జర్నలిస్ట్ జగదీశ్ మృతి పత్రిక లోకానికి తీరని లోటు : యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం




**కర్నూలు సిటీ నందిపత్రిక** కోడుమూరు పట్టణంలోని సీనియర్ జర్నలిస్ట్ జగదీశ్ నిన్న రాత్రి మృతి చెందారు. ఆయన ఈనాడు దినపత్రిక లో సుమారు 40 సంవత్సరాలు జర్నలిస్ట్ గా పనిచేశారు. నిజాయితి, విలువలు విశ్వసనీయ మైన వార్తలు మాత్రమే ఆయన వ్రాసేవారు. ఆయనకు భార్య గాయత్రి, ఇద్దరు కుమారులు సుధీర్, సుమంత్, కూతురు అపర్ణ సంతానం. జర్నలిస్ట్ గా ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా నెల రోజుల క్రితం కోడుమూరు పట్టణంలోని పుర ప్రజలు, జర్నలిస్ట్ సంఘాలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఆయన గత కొంతకాలం నుండి అనారోగ్యం కారణంతో బాధ పడుతున్నారు. నిన్న రాత్రి 12 గంటల సమయంలో ఆయన మృతి చెందారు. ఆయన మృతిపట్ల జర్నలిస్ట్ సంఘాలు, ప్రజలు, అఖిల పక్ష పార్టీల నాయకులు ఆయన మృతి పట్ల యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం సంతాపం వ్యక్తం చేశారు.

# 3 ప్రదేశాల్లో ఎలక్ట్రిక్ ఆటోల పార్కింగ్

### కర్నూల్ నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

**కర్నూలు సిటీ నందిపత్రిక** త్వరలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుండి నగరపాలక సంస్థకు రానున్న ఎలక్ట్రిక్ ఆటోల పార్కింగ్ కోసం జొహరాపురం రోడ్డు, వెంకటరమణ కాలనీలోని విశాల్ మార్ట్ వెనుక, శ్రీనివాస నగర్‌లో త్రిగుణ హోటల్ సమీపంలో ఉన్న ఖాళీ ప్రదేశాలను ఎంపిక చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. గురువారం ఆయన ఆయా ప్రదేశాలను పరిశీలించి, అక్కడ చార్జింగ్ పాయింట్లు, ప్రహరీ గోడ, గేటు తదితర మౌలిక సదుపాయాల పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా గాయత్రి ఎస్టేట్, బిర్లా కాంపౌండ్, బుధవారపేట ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను కూడా పరిశీలించారు.



## సచివాలయంలో తహసిల్దార్ తనిఖీ



**జూపాడుబంగ్లా :జూలై: 2: (నంది పత్రిక)** మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంను గురువారం తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ ఆకస్మికంగా సందర్శించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ( ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఎన్యుమరైన్ ఫార్ములా పంపిణీ , డిజిటలైజేన్ పక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవెల్ ఆఫీసర్లు బిఎల్ఓ లు పనితీరును సమీక్షించిన తహసిల్దార్... అర్హులైన ప్రతి ఒక్కరికి ఫార్మలు సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు. ఇంటింటికి వెళ్లి పోర్మాలు పంపిణీ చేయడంతో పాటు వివరాలు నమోదులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా వెంటనే డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నిర్దేశిత గడువులోగా ఈ పనులన్నీ పూర్తి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దారులు సత్యదీప్, నాగన్న, వీఆర్వో సాయిబాబా, వీఆర్ఏ, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ యువ నాయకుడు

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు బండ విష్ణు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ విష్ణుకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న విష్ణు మాట్లాడుతూ కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పనులలో భాగస్వామ్యం కావడం కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నాం...!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప, బ్యూరో చీఫ్ జూలై 2 నంది పత్రిక** : వైఎస్ఆర్ కడప జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. గురువారం విజయవాడ నుండి సర్ నిర్వహణ, సన్నాహక చర్యలపై.. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వివేక్ యాదవ్.. అన్ని జిల్లాల కలెక్టర్లతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ప్రొద్దుటూరు తహాశీల్దార్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరవ్వగా.. కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి డిఆర్వో మల్లికార్జునుడు, ఎస్డీసి వెంకటపతి హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్ ప్రక్రియ అమలు, సర్ నమోదు ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పురోగతిపై రాష్ట్ర



ముఖ్య ఎన్నికల అధికారి అన్ని జిల్లాల కాలెక్టర్లతో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని 18,96,231 మంది ఓటర్లలో 14,45,697 మంది (76.24 శాతం) మ్యాపింగ్ పూర్తయిందని, ఇంకా 4,50,534 మంది ఓటర్ల మ్యాపింగ్ మిగిలి ఉందని తెలిపారు. మొత్తం 4,62,016 మంది ఓటర్ల వివరాల్లో వ్యత్యాసాలు గుర్తించినట్లు వెల్లడించారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ 99.17 శాతం పూర్తైందని, అయితే ఫారాల డిజిటైజేషన్ కేవలం 30.80 శాతమే పూర్తయిందని చెప్పారు. డిజిటైజేషన్‌లో వెనుకబడిన పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో 321 పోలింగ్ కేంద్రాల్లో డిజిటైజేషన్ 15 శాతం కంటే తక్కువగా ఉందని తెలిపారు. బుక్-ఏ కాల్స్‌లో వచ్చిన 4,338 ఫిర్యాదుల్లో 4,029కు పరిష్కారం చూపగా, ఇంకా పెండింగ్‌లో ఉన్న కొద్దిపాటి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. అడ్వర్స్ న్యూస్ పబ్లిష్ కు సంబంధించి మైదుకూరు నియోజకవర్గం నుండి ఒక వార్త వచ్చిందని విచారిస్తే.. ఎలాంటి తప్పిదం లేదని తెలిసిందన్నారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా జిల్లాలో ప్రస్తుతం ఉన్న 2,251 పోలింగ్ కేంద్రాలను 2,444కు పెంచే ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు.

# యదేచ్ఛగా మొరుసు అక్రమ రవాణా



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 2 :** అక్రమార్కుల ఇష్టారాజ్యం రాజ్యమేలుతూ ఉంది. ఎవరైతే మాకేంటి? అన్న ధోరణిలో అక్రమార్కులు యదేచ్ఛగా, బహిరంగంగా మొరుసును తరలిస్తూ సొమ్ము చేసుకుంటూ ఉన్నారు. అక్రమ తవ్వకాల కారణంగా భవిష్యత్తులో తమ గ్రామాలకు ముప్పు ఉంటుందని ప్రజలు మొత్తుకుంటున్నప్పటికీ ఎవరూ లెక్క చేయడం లేదు. గురువారం బండి ఆత్మకూర్ మండల పరిధిలో ఉన్న భోజనం గ్రామ వంతెన సమీపంలో జెసిబి ని ఏర్పాటు చేసి అక్రమంగా మొరుసును రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గత రెండు రోజులుగా 10 ట్రాక్టర్లకు పైగా భోజనం గ్రామ సమీపం నుండి రామాపురం గ్రామానికి మొరుసును తరలించే ప్రక్రియ కొనసాగుతూ ఉంది. ఎలాంటి అనుమతులు లేకుండానే పెద్ద ఎత్తున భోజనం గ్రామం వద్ద త్ర వ్వకాలు జరుగుతున్నప్పటికీ అధికారులు ఎవరూ కూడా ఇటువైపు తొంగి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తూ ఉంది. మురుసును అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని, గ్రామ సహజ వనరులను కాపాడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.అక్రమ తవ్వకాల కారణంగా భూగర్భ జలాల మట్టం తగ్గిపోయే ప్రమాదం ఉంటుందని విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. గ్రామాలలో సహజ వనరులు ఉన్నప్పటికీ వాటిని వినియోగించుకోవడంలో తమకు అధికారం లేకుండా పోతూ ఉందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బండి ఆత్మకూరులో మొరుసు విషయంలో ఇదే పరిస్థితి కొనసాగుతూ ఉంది. గ్రామస్థాయి నాయకులు ఒకరికి తెలియకుండా ఒకరు అక్రమంగా మొరుసును తరలించుకుంటూ తమ స్వార్థ ప్రయోజనాలకు వినియోగించుకుంటూ ఉన్నారు. అదేమని ప్రశ్నిస్తే మాకు అనుమతి ఉంది, తోలుకొని హక్కు ఉంది అంటూ వాదనలు చేస్తున్నారు. చిన్నపాటి ప్రజలు మొరుసును తోలుకునేందుకు ప్రయత్నాలు చేస్తే వారిని ఆదిలోనే అడ్డుకుంటున్నారు. సహజ వనరులను వినియోగించుకోవడంలో మాకు హక్కు లేదా అంటూ సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వారు తోలుకునే సమయంలో అక్కరకు రాని నిబంధనలు , మాదాక వచ్చేసరికి అడ్డు వస్తున్నాయా అంటూ చర్చించుకుంటున్నారు.



# మైనారిటీ సంక్షేమం-సాధికారత



## న్యాయపాలనలో చారిత్రాత్మక పురోగతి మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్

**అమరావతి, జూలై 02. నంది పత్రిక**:రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం “స్వర్ణాంధ్రప్రదేశ్2047“ లక్ష్య సాధన దిశగా సంక్షేమం, సామాజిక న్యాయం, మైనారిటీల సాధికారత, పారదర్శక న్యాయపాలనకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ, శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.గురువారం అమరావతి లోని రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడారు.గత రెండేళ్లలో మైనారిటీల సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, హజ్ సేవలు, డిజిటల్ పరిపాలన, న్యాయ సంస్కరణలు, కోర్టుల మౌలిక వసతుల అభివృద్ధి, న్యాయవాదుల సంక్షేమం, ఈ-కోర్టుల విస్తరణ వంటి అన్ని రంగాల్లో ప్రభుత్వం గణనీయమైన పురోగతి సాధించిందన్నారు.2026-27లో కూడా మైనారిటీల సాధికారత, సమాన న్యాయం, నాణ్యమైన న్యాయపాలన, మౌలిక వసతుల అభివృద్ధి, యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాల కల్పనకు మరింత ప్రాధాన్యతనిస్తూ, ప్రతి పౌరుడికి న్యాయం, ప్రతి కుటుంబానికి సంక్షేమం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ‘స్వర్ణాంధ్రప్రదేశ్2047‘ విజన్ సాధనలో ఇదే దిశగా ముందుకు సాగుతున్నామని మంత్రి స్పష్టం చేశారు.మైనారిటీల సంక్షేమానికి రూ.16,147.23 కోట్ల భారీ బడ్జెట్‌లి 2024-25 నుండి 2026-27 వరకు మైనారిటీల సంక్షేమ శాఖకు రూ.16,147.23 కోట్ల బడ్జెట్ కేటాయించగా, గత రెండేళ్లలో రూ.9,759.70 కోట్లు వ్యయం చేయబడిందని మంత్రి తెలిపారు. ఇందులో మైనారిటీల సంక్షేమ కార్యక్రమాల అమలుకు రూ.4,850.91 కోట్లు నేరుగా ఖర్చు చేయడం జరిగిందన్నారు.ప్రజా సంక్షేమ పథకాల ద్వారా లక్షలాది కుటుంబాలకు లబ్ధి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా మైనారిటీ వర్గాలకు విస్తృత స్థాయిలో ప్రయోజనం చేకూరిందన్నారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా 3.38 లక్షల మందికి రూ.3,668.74 కోట్లు, తల్లికి వందనం కింద 92,105 కుటుంబాలకు రూ.138 కోట్లు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ద్వారా 67,852 మంది విద్యార్థులకు రూ.165 కోట్లు, దీపం-2 పథకం ద్వారా 12.66 లక్షల కుటుంబాలకు రూ.221.36 కోట్లు అందించడం జరిగిందని మంత్రి తెలిపారు. అలాగే ఆటో డ్రైవర్ సేవలో, మెరైన్ ఫిషింగ్ బ్యాన్ రిలీఫ్, ఇమామ్‌లు, మౌజన్లు, పాస్టర్ల గౌరవ వేతనాలు, పిఎంజెవికె, హజ్ యాత్ర, రంజాన్, హైటీ, మైనారిటీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాలకు నిధులు విడుదల చేయడంతో పాటు, సీఈడియం ద్వారా 10,543 మందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి మైనారిటీల సామాజిక, విద్యా, ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తున్నదన్నారు.

**విద్య ద్వారా సాధికారతకు విశేష ప్రాధాన్యం** విద్యే మైనారిటీల సాధికారతకు ప్రధాన సాధనంగా భావిస్తున్న ప్రభుత్వం, “తాలిమ్-ఎ-హునర్“ పథకం ద్వారా 250 మంది ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు రూ.6 కోట్ల వ్యయంతో కార్పొరేట్ కళాశాలల్లో ఉచిత రెసిడెన్షియల్ ఇంటర్మీడియట్ విద్యను అందిస్తోందన్నారు. అలాగే టెట్ కు 4,300 మంది, డి ఎస్ సి -2025కు 1,780 మంది అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అందించగా, వారిలో 435 మంది కాల్ లెటర్లు పొందారన్నారు. అదేవిధంగా 350 మంది విద్యార్థులకు నీట్,ఎంసెట్ కోచింగ్, 7,000 మంది ఎస్ఎస్సి ఉర్దూ మీడియం విద్యార్థులకు ఉచిత వర్కుబుక్‌లు అందించడంతో పాటు, సిఈడిఎం ఆన్లైన్ స్టూడియో, మరియు సిఈడిఎం యాప్ ద్వారా ఆధునిక ఆన్‌లైన్ కోచింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు.

**వక్ఫ్ ఆస్తుల రక్షణలో చారిత్రాత్మక చర్యలు** వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, నిర్వహణలో ప్రభుత్వం కీలక విజయాలు సాధించిందన్నారు. 1,500 వక్ఫ్ సంస్థల సర్వేను పూర్తి చేయడంతో పాటు, 88 ఎకరాల వక్ఫ్ భూమిని ఆక్రమణదారుల నుంచి తిరిగి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. తొలిసారిగా 616.65 ఎకరాల వక్ఫ్ భూమికి తహసీల్దార్ల ద్వారా లీజు వేలం నిర్వహించగా, 5,028 వక్ఫ్ సంస్థల వివరాలను సెంట్రల్ పోర్టల్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే వక్ఫ్ సంస్థల నిర్మాణాలు, మరమ్మతుల కోసం రూ.5.74 కోట్లు విడుదల చేసి వాటి అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు.

**హజ్ యాత్రికులకు ఆదర్శవంతమైన సేవలు** హజ్ యాత్రికులకు అత్యుత్తమ సేవలు అందిస్తూ, హజ్-2025లో 1,630 మంది, హజ్-2026లో 1,990 మంది యాత్రికులు విజయవంతంగా యాత్ర పూర్తి చేసేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. విజయవాడ ఎంబార్కేషన్‌ను ప్రోత్సహిస్తూ 2025లో 72 మందికి రూ.72 లక్షలు, 2026లో 331 మందికి రూ.3.31 కోట్లు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, లగేజీ ఆలస్యమైన 177 మంది యాత్రికులకు రూ.24.40 లక్షల నష్టపరిహారాన్ని విమానయాన సంస్థ ద్వారా ఇప్పించి యాత్రికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.

**పీఎంజీవీకే,పీఎం వికాస్ ద్వారా మౌలిక వసతులు నైపుణ్యాభివృద్ధి**

పిఎంజెవికె కింద రూ.231 కోట్లతో మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టిన ప్రభుత్వం, 2026-27లో రూ.1,000 కోట్ల విలువైన అభివృద్ధి పనులు అమలు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తోందన్నారు. తొలి విడతలో రూ.101 కోట్లతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు, 5 పాలిటెక్నిక్ కళాశాలలు, అనంతపురంలోని కేజీయన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు అదనపు భవనం నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. అదేవిధంగా పీఎం-వికాస్ పథకం ద్వారా రూ.10.60 కోట్లు సమీకరించి 1,500 మందికి నైపుణ్య శిక్షణ అందిస్తోందన్నారు.

**ఉర్దూ భాషాభివృద్ధి డిజిటల్ శిక్షణకు ప్రోత్సాహం**

ఉర్దూ భాషాభివృద్ధికి ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో “ఆవో ఉర్దూ సీఖేన్“ సమ్మర్ క్యాంపు, “సురూర్-ఎ-ఉర్దూ“ మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా 36 కంప్యూటర్ శిక్షణా కేంద్రాల ద్వారా 8,080 మందికి శిక్షణ అందించడం జరిగిందన్నారు. అలాగే శిక్షణా కేంద్రాల ఆధునీకరణ కోసం 216 కంప్యూటర్ల కొనుగోలుకు రూ.2.75 కోట్లు వ్యయం చేస్తూ డిజిటల్ నైపుణ్యాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

**మైనారిటీల సంక్షేమంలో సంస్థాగత బలోపేతం**

వక్ఫ్ బోర్డు, మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీ, హజ్ కమిటీలకు చైర్మన్లు, సభ్యులను నియమించామని తెలిపారు. శ్మశానవాటికలు, ఈద్గా స్థలాల కేటాయింపు, ప్రభుత్వ ఖాజీల నియామకం, పాస్టర్ల మ్యారేజ్ లైసెన్స్ చెల్లుబాటు గడువును 3 సంవత్సరాల నుండి 10 సంవత్సరాలకు పెంచే ఉత్తర్వులు జారీ చేశామని పేర్కొన్నారు.

**న్యాయపాలన బలోపేతానికి సంస్కరణలు**

గత రెండేళ్లలో లా శాఖ వేగవంతమైన, పారదర్శకమైన న్యాయపాలన కోసం విస్తృత సంస్కరణలు అమలు చేయడం జరిగిందన్నారు. రూ.216 కోట్లతో కోర్టుల మౌలిక వసతుల అభివృద్ధికి అనుమతులు, 1,173 మంది మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు రూ.46.92 కోట్ల ఆర్థిక సహాయం, న్యాయ మిత్ర పథకంలో స్టైఫండ్‌ను రూ.5,000 నుంచి రూ.10,000కు పెంపు, 19 చట్టాల సమీక్ష ద్వారా 16 చట్టాల్లో వివక్షాత్మక నిబంధనల తొలగింపు, ఆంధ్రప్రదేశ్ జన విశ్వాస్ చట్టం2026 రూపకల్పన, 10,750 ఫైళ్ల సకాల పరిష్కారం, అలాగే 70 చట్టాలు, 18 ఆర్డినెన్సుల రూపకల్పన, తెలుగు అనువాదం వంటి కీలక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడం జరిగిందన్నారు.

**న్యాయవాదుల సంక్షేమం కోర్టుల బలోపేతం**

న్యాయవ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ, లా ఆఫీసర్ల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 61 సంవత్సరాలకు, హైకోర్టు న్యాయమూర్తుల గ్రాట్యుటీని రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచామన్నారు. అలాగే 263 మంది ప్రభుత్వ న్యాయాధికారులను నియమించి రూ.31.58 కోట్ల గౌరవ వేతనాలు చెల్లించడంతో పాటు, 86 మంది ఏజిపి ల గౌరవ వేతనాన్ని 25 శాతం పెంచడం జరిగిందన్నారు. స్పెషల్ జుడీషియల్ మెజిస్ట్రేట్ల గౌరవ వేతనం, భత్యాలు పెంచడంతో పాటు 216 పారా లీగల్ వాలంటీర్ల నియామకానికి రూ.5.91 కోట్లు కేటాయించామన్నారు. అదేవిధంగా ఈ-కోర్ట్స్ ప్రాజెక్ట్, కోర్టు నిర్వహణ, హైకోర్టు బలోపేతం కోసం మొత్తం 305 కొత్త పోస్టులను మంజూరు చేయడం జరిగిందన్నారు.

**2026-27 లక్ష్యాలు** 2026-27 సంవత్సరంలో మైనారిటీల సంక్షేమం, న్యాయపాలన, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వనుందన్నారు.పిఎంజెవికె కింద రూ.1,000 కోట్ల అభివృద్ధి పనులు, రూ.205 కోట్లతో సుమారు 30,000 మందికి నైపుణ్య శిక్షణ, సబ్సిడీతో స్వయం ఉపాధి, పీయం -వికాస్ ద్వారా 1,500 మందికి శిక్షణ, 96 కొత్త కోర్టుల ఏర్పాటు, 1,770 మంది సిబ్బంది నియామకం, కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు వంటి ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలతో విద్య, డిజిటల్ నైపుణ్యాలు, న్యాయపాలన, మౌలిక వసతులు మరియు మైనారిటీల సాధికారతను మరింత వేగవంతం చేయనున్నట్లు మంత్రి తెలిపారు.ఈ సమావేశంలో లా సెక్రటరీ జి.ప్రతిభాదేవి, మైనారిటీ సెక్రటరీ బి.శ్రీధర్ పాల్గొన్నారు.



# రీసర్వే పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలి.

## ఎల్.బి.ఎస్.ఎన్.ఏ.ఏ. ఫ్యాకల్టీ మెంబెర్ స్నేహసిస్ మెప్రా.




**తిరుపతి బ్యూరో చీఫ్ జులై 2 నంది పత్రిక** నక్ష లో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న రీసర్వేను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని లాల్ బహదూర్ శాస్త్రి జాతీయ పరిపాలనా అకాడమీ (ాదీూచీూూా) అధ్యాపక సభ్యులు స్నేహాసిస్ మిశ్రా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, రీసర్వే సిబ్బందికి సూచించారు. నక్షా‘ కార్యక్రమం కింద నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి అధ్యయనంలో భాగంగా గురువారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నక్ష రీసర్వే కార్యక్రమాలు, శిక్షణా విధానాలు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. నగరపాలక సంస్థ కమిషనర్ శారదా దేవి నేతృత్వంలో జరుగుతున్న నక్ష కార్యక్రమాల గూర్చి అధికారులు వివరించారు. డిజిటల్ సర్వే కార్యకలాపాలు మెరుగు పరుచుకోవాలని తెలిపారు. ఆస్తులకు సంబంధించిన సర్వే మరింత పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. క్షేత్రస్థాయి సిబ్బందికి అందించిన శిక్షణ తో మెరుగైన్నా ఫలితాలను సాధించాలని తెలిపారు. మెరుగైన సేవలందించేందుకు అవసరమైన శిక్షణను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సమావేశంలో డిసిపీ దేవి కుమారి, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, ఏసీపీ లు పార్వతి ప్రియ, మూర్తి, సర్వేయర్లు కోటేశ్వరరావు, గురువారెడ్డి, మేనేజర్ హాసీమ్, స్వర్ణ వార్డు కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు

# పాస్కల్ ప్రకాష్ గారి మరణం క్రైస్తవ సమాజానికి తీరని లోటు ::డిసిసి అధ్యక్షులు న్యాయవాది క్రాంతి నాయుడు బోయ

**కర్నూల్ సిటీ నంది పత్రిక** సీనియర్ పాస్టర్ రెవరెండ్ ఆర్ పాస్కల్ ప్రకాష్ మరణం క్రైస్తవ సమాజానికి తీరనిలోటని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది క్రాంతి నాయుడు బోయ అభిప్రాయపడ్డారు. గురువారం కోల్స్ సెంటీనియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చి సీనియర్ పాస్టర్ పాస్కల్ ప్రకాష్ మరణ వార్త తెలుసుకొని ఆయన స్వగృహమునకు వెళ్లి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పుష్పగుచ్ఛముంచి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని సంతాపని తెలియజేసి ఆయన మరణం క్రైస్తవ సమాజానికి తీరనిలోటని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరం మాదిగ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న,, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్ ఐఎన్టియుసి సిటీ అధ్యక్షుడు రేపల్లె ప్రతాప్ మొదలుగు వారు పాల్గొన్నారు.



# ధ్వజస్తంభ ప్రతిష్టకై ఎమ్మెల్యేకు ఆహ్వానం



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 2:** ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమ ఆహ్వాన పత్రికలను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. గురువారం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏ నాగప్రసాద్, కృష్ణారెడ్డి, ప్రసాద్, డిష్ రామలింగంతోపాటు పలువురు గ్రామ పెద్దలు ఎమ్మెల్యే బుడ్డా స్వగ్రామమైన వేల్పనూరు గ్రామంలో కలిశారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పెద్ద దేవలాపురం గ్రామంలోని శ్రీ వరదరాజస్వామి దేవాలయంలో ఈ నెల 10 నుండి 12వ తేదీ వరకు జరిగే స్వామి వారి ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి రావలసినదిగా ఎమ్మెల్యే బుడ్డా ను ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆవిష్కరించారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ను అధికారులు సమన్వయం తో పని చేసి విజయవంతం చేయండి





## జిల్లా ఇంచార్జి మంత్రి ఎస్ సవిత

**జే ఎస్ డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ సైట్ వద్ద ఏర్పాట్ల ను పరిశీలన చేసిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి,ప్రభుత్వ విప్ మరియుజమ్మలమడుగు శాసనసభ్యులు, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త...**

**వై ఎస్ ఆర్ కడప, బ్యూరో చీఫ్ జూలై 2 నంది పత్రిక** ఈ నెల 3న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా.. పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కార్యక్రమం ను విజయవంతం చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు బీసీ సంక్షేమ చేనేత,జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు..గురువారం సాయంత్రం జిల్లా ఇన్చార్జ్ మంత్రి, ప్రభుత్వ విప్ మరియు జమ్మలమడుగు శాసనసభ్యులు సి. ఆదినారాయణ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, జిల్లాజేసీ డా. నిధీమీనా, సబ్ కలెక్టర్ భావన, కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, నాయకులు భూపేష్ రెడ్డి లతో లతో కలిసి.. జమ్మలమడుగు నియోజకవర్గం లోని సున్నపురాళ్లపల్లె వద్ద జేఎస్ డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణ ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను, ఏర్పాట్లను పరిశీలించారు. కర్మాగార సైట్ లో ముఖ్యమంత్రి రాక కోసం ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ ను, శంకుస్థాపన శిలాఫలకాలు, అనంతరం అక్కడి సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభావేదిక, ముఖ్యమంత్రి, మంత్రుల తాత్కాలిక రెస్టింగ్ రూమ్స్, కంపెనీ ఎక్స్ పీరియన్స్ జోన్, గ్రీన్ రూమ్ మొదలైన ముఖ్యమంత్రి పాల్గొనే అన్ని ప్రాంతాల్లో ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాల్లో పాల్గొనే అధికారులంతా బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. రాయలసీమ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం జెఎస్ డబ్ల్యూ స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రతి అధికారి బాధ్యతగా తీసుకొని ముఖ్యమంత్రి పాల్గొనే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయాలని అధికారులను కోరారు.జే ఎస్ డబ్ల్యూ రాయలసీమ లిమిటెడ్ ప్రాజెక్టు ఆద్వర్యంలో జూలై 03 న కడప ఉక్కు పరిశ్రమ ప్రారంభం కానున్నదనీ తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరుకానున్న సియం చంద్రబాబు , డిప్యూటి సియం పవన్ కళ్యాణ్ , కేంద్రమంత్రులు శ్రీనివాస వర్మ , కుమారస్వామి హాజరు కానున్నారని తెలిపారు. రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలం కాబోతోందనీ అన్నారు...ప్రజలు ఇచ్చిన నమ్మకంతో సియం చంద్రబాబు రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా మారుస్తున్నారు.




# మహిళల సురక్షిత ఆరోగ్యం, పరుశుభ్రత అవగాహన ప్రచార పోస్టర్ల విడుదల.



**తిరుపతి బ్యూరో చీఫ్ జులై 2 నంది పత్రిక** సఖీ హబ్ సహకారం తో మహిళల ఆరోగ్యం మరియు పరిశుభ్రత అవగాహన కొరకు ముద్రించిన పోస్టర్లను తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ గురువారం విడుదల చేశారు. మహిళల కోసం ఇలాంటి ప్రత్యేక మైన కార్యక్రమాలను అన్ని మండలాల్లో చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమం లో సఖీ హబ్ తిరుపతి జిల్లా కోఆర్డినేటర్ టి.పార్వతి, మునిసిపల్ కార్పొరేషన్ శానీటరీ సూపర్వైజర్ చెంచయ్య, మరియు హెల్పింగ్ హాండ్స్ సొసైటీ కార్యదర్శి దొరస్వామి, మండల కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

## అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

## వ్యవసాయ శాఖ అధికారుల హెచ్చరిక



**నంది పత్రిక ఆత్మకూరు.** ఆత్మకూరు మండలంలోని పలు ఎరువుల దుకాణాల్లో గురువారం వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.మండలంలోని వసుంధర ఫర్టిలైజర్స్ ,మల్లికార్జున ఫర్టిలైజర్స్, జిఎంఆర్ ఆగ్రో ఏజెన్సీస్, కేడి సీఎంఎస్ డీలర్ల షాపులను ఇంటర్నల్ స్క్వాడ్ ఏ డి ఏ (సాయిల్ కన్జర్వేషన్– డోన్ ) సి.సురేష్ ,ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు మరియు మండల వ్యవసాయ అధికారిని కె. హేమలత ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అధికారులు దుకాణాలలోని యూరియా , డీఎపి నిల్వలను పరిశీలించి వాటిని ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా రైతులకు పంపిణీ చేస్తున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించారు .డీలర్ల వద్ద ఉన్న స్టాక్ రిజిస్టర్లు ,ఫిజికల్ బ్యాలెన్స్ (అసలు నిల్వల )డిబిటి రికార్డులను తనిఖీ చేశారు. అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని డీలర్లకు సూచించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు సేవలు అందించాలని డీలర్లకు స్పష్టం చ



# విలేకరి వెంకట్, కుటుంబ సభ్యులపై రౌడిషీటర్ డానియేలు వేధింపులు, దాడులు కట్టడి చేయాలి

## యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) డిమాండ్





**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం సి బెళగల్ మండల (ప్రజాశక్తి) విలేకరి వెంకట్, అతని కుటుంబ సభ్యులపై రౌడిషీటర్ డానియేలు వేధింపులు, దాడులు కట్టడి చేయాలని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ, గౌరవాధ్య క్షులు పి యూసుఫ్ ఖాన్ లు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ విషయంలో పోలీసులకు పిర్యాదు చేసినప్పటికి డానియేలు పట్ల ఎలాంటి చర్య తీసుకోకపోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా డానియేలుపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా జర్నలిస్ట్ లను సమీకరించి ఉద్యమం చేపడతామని వారు తెలిపారు.

# మేజర్ పంచాయితీ కి నూతన ఈవో



**బనగానపల్లె జులై 2నందిపత్రిక** బనగానపల్లె మేజర్ గ్రామ పంచాయతీకి నూతన కార్యనిర్వాహక అధికారిగా (ఈఓ) మురళి మోహన్ బాధ్యతలు స్వీకరించారు.గురువారం ఈవో మంత్రి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలకు మెరుగైన సేవలు అందించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఈవో కు సూచించారు.

# పైవేటీకరణకు వ్యతిరేకంగా కొనసాగుతున్న స్టాంపు రైటర్స్ నిరసన

**బనగానపల్లె జూలై 2 నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖను ప్రైవేటీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవో 396 ను రద్దు చేయాలని బనగానపల్లె స్టాంపు రైటర్స్ గురువారము నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమము ఒకటో తారీకు నుండి నాలుగో తేదీ వరకు కొనసాగుతున్నది గురువారం కూడా నిరసనను కొనసాగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖ ను నమ్ముకొని వేలాదిమంది స్టాంప్ వెండర్స్ తమ జీవితాలు కొనసాగిస్తున్నారని ఇప్పుడు శాఖను ప్రైవేటీకరించడం వల్ల స్టాంప్ వెండర్స్ జీవితాలను అగాతంలోకి ప్రభుత్వం నేడుతున్నదని వాపోయారు. కనుక రిజిస్ట్రేషన్ శాఖ ప్రైవేటీకరణను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని వారు కోరారు

# బనగానపల్లె లో మౌలిక సదుపాయల అభివృద్ధి కి సహకరించండి

## పవర్ గ్రిడ్ కార్పొరేషన్ సీఎండీని కోరిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



**బనగానపల్లె జులై 2నందిపత్రిక** బనగానపల్లె నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సహకరించాలని మంత్రి బీసి జనార్ధన్ రెడ్డి పవర్ గ్రిడ్ కార్పొరేషన్ సి ఎం డి ని కోరారు.నంద్యాల జిల్లా బనగానపల్లె ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనకు కార్పొరేట్ సామాజిక బాధ్యత (జూ=) కింద నిధులు విడుదల మంజూరు చేయాలని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీఎండీ వంశీ రామమోహన్ ను రాష్ట్ర పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కోరారు. హర్యానాలోని గురుగ్రామ్‌లో గల పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ ) గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న తెలుగు వ్యక్తి బుర్రా వంశీ రామ మోహన్ తో ఆయన గురువారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీఎండీని శాలువాతో సత్కరించి, వినాయకుని ప్రతిమను ఆయనకు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లాలో తాను ప్రాతినిధ్యం వహిస్తోన్న బనగానపల్లె నియోజకవర్గ పరిధిలోని కొలిమిగుండ్ల మండలం నందిపాడు గ్రామంలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న హై వోల్టేజ్ ట్రాన్స్మిషన్ లైన్స్ ప్రాజెక్టుపై చర్చించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం ప్రస్తుతం కొనసాగుతున్న నేపథ్యంలో బనగానపల్లె ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనకు కార్పొరేట్ సామాజిక బాధ్యత సిఎస్సార్ ) కింద నిధులు విడుదల చేయాలని మంత్రి కోరారు. ముఖ్యంగా వర్షాకాలంలో జుర్రేరు వాగు వరద ప్రవాహం వల్ల స్థానిక నివాస ప్రాంతాలు, వ్యవసాయ పంట భూములు ముంపునకు గురవుతున్న విషయాన్ని మంత్రి సీఎండీ దృష్టికి తీసుకెళ్లారు. జుర్రేరు వాగు సుందరీకరణ, వరద నివారణ కోసం రూ. 4.95 కోట్లతో చేపట్టదలచిన రిటైనింగ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు రూ. 2 కోట్ల విలువైన ఆధునిక వైద్య పరికరాలను సిఎస్ఆర్ నిధుల కింద సమకూర్చాలని కోరారు. మంత్రి ప్రతిపాదనలపై పవర్ గ్రిడ్ సీఎండీ బుర్రా వంశీ రామ మోహన్ సానుకూలంగా స్పందించారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా బనగానపల్లె ప్రాంత అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాగా, ఆంధ్రప్రదేశ్‌లో పవర్ గ్రిడ్ సంస్థ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం ఉంటుందని, కొత్త ప్రాజెక్టులతో ఏపీలో మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా మంత్రి ఆహ్వానించారని గురువారం బనగానపల్లె లో మంత్రి కార్యాలయం పేర్కొన్నారు.



# అన్నా క్యాంటిన్ సేవలను తనిఖీ చేసిన ఎంపీడీఓ





**బనగానపల్లె జులై 2నందిపత్రిక** బనగానపల్లె లోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న అన్న క్యాంటీన్ లో కొనసాగుతున్న భోజన వసతి సేవలను మండల పరిషద్ అభివృద్ధి అధికారి నాగరాజు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంటిన్ సిబ్బందికి క్యాంటిన్ లో శుభ్రత పై ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

# గోకవరంలో ఉచిత వైద్య శిబిరం




**కొత్తపల్లి – నంది పత్రిక :** మండలం గోకవరం గ్రామంలో ఉన్న గుణంపల్లి నారాయణమ్మ వైద్యశాలలో నంద్యాలస్వామి నేత్రాలయము వారు సంయుక్తంగా ఈనెల 5వతేదిన ఉచిత కంటి చర్మ దంత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గుణంపల్లి నారాయణమ్మ వైద్యశాల కో– ఆర్డినేటర్ వాసుదేవరెడ్డి, ప్రకల్ప కార్యదర్శి రఘురాముడు కోరారు. గురువారం ఉచిత వైద్య శిభిరంసద్వినియోగం చేసుకోవాలని గోకవరం, లింగాపురం తదితర గ్రామాలలో పాంప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ కార్పొరేట్ వైద్యులచే కంటిశుక్లాల. పరీక్షలు, డయాబెటిక్ రెటినోపతి, కంటి స్కానింగ్, కంటి అద్దాల పంపిణీ, రోగులకు ఆపరేషన్ కూడా నిర్వహిస్తారని చెప్పారు. అన్ని రకముల చర్మవ్యాధులను, దంత సమస్యలకు అన్ని రకముల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తారని చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గురుకుల అవాస ప్రముక్ రామకృష్ణ, తదితరులు ఉన్నారు.



# వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్‌తో శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మర్యాదపూర్వక భేటీ

**వెలుగోడు జులై 02 (నంది పత్రిక):** శ్రీశైలం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శిల్పా చక్రపాణి రెడ్డి ఈరోజు తాడేపల్లిలోని నివాసంలో పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇరు నేతల మధ్య నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతం మరియు భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చలు జరిగినట్లు సమాచారం.

**నియోజకవర్గ పరిస్థితులపై చర్చ** శ్రీశైలం నియోజకవర్గంలో పార్టీ కేడర్ పటిష్టత, స్థానిక ప్రజల సమస్యలపై శిల్పా చక్రపాణి రెడ్డి వైఎస్ జగన్‌కు వివరించారు. నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. శిల్పా చక్రపాణి రెడ్డితో పాటు పలువురు ముఖ్య నాయకులు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# సహకార సంఘాల ఆధునీకరణకు మరో ముందడుగు

### హెచ్ఆర్ఎమ్ఎస్ ద్వారా ప్రాథమిక సహకార సంఘాల సిబ్బందికి ఆన్‌లైన్ జీతాల చెల్లింపులు
### కంప్యూటరీకరణతో పారదర్శకత, వేగవంతమైన సేవలు.. సహకార రంగంలో సరికొత్త విప్లవానికి శ్రీకారం
### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీప్ జూలై 2, నంది పత్రిక** జిల్లాలోని ప్రాథమిక సహకార సంఘాల పనితీరును మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేపడుతున్న కంప్యూటరీకరణ కార్యక్రమంలో భాగంగా హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ మాడ్యూల్‌ను అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ విధానం ద్వారా ప్రాథమిక సహకార సంఘాల సిబ్బందికి జీతభత్యాలను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. గురువారం భీమవరం కలెక్టరేట్ వశిష్ఠ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక సహకార సంఘాల కంప్యూటరీకరణ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. సిబ్బంది సేవల నిర్వహణను పూర్తిగా డిజిటల్ విధానంలోకి తీసుకురావడానికి హెచ్ఆర్ఎమ్ఎస్ మాడ్యూల్‌ను అధికారికంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 122 ప్రాథమిక సహకార సంఘాలు ఉండగా, వాటిలో 329 మంది రెగ్యులర్ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు 256 మంది ఉద్యోగుల సేవా వివరాలను హెచ్ఆర్ఎమ్ఎస్‌లో డేటా ఎంట్రీ పూర్తి చేశామని, వీరి జీతభత్యాలను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధానం అమల్లోకి తీసుకువచ్చామని చెప్పారు. ఇప్పటికే 57 మంది ఉద్యోగులకు హెచ్ఆర్ఎమ్ఎస్ ద్వారా శాలరీ స్లిప్‌లు రూపొందించగా, నాలుగు సహకార సంఘాలు ప్రస్తుతం పూల్ అకౌంట్ ద్వారా జీతాల చెల్లింపులు నిర్వహిస్తున్నాయని తెలిపారు. మిగిలిన ఉద్యోగుల వివరాలను కూడా హెచ్ఆర్ఎమ్ఎస్‌లో నమోదు చేసి, అవసరమైన ఆమోద ప్రక్రియ పూర్తయిన అనంతరం అందరికీ పూల్ అకౌంట్ ద్వారా జీతభత్యాలు చెల్లించే విధానాన్ని అమలు చేస్తామని చెప్పారు. హెచ్ఆర్ఎమ్ఎస్ అమలు ద్వారా సిబ్బంది సేవా వివరాల నిర్వహణ, జీతభత్యాల చెల్లింపులు, శాలరీ స్లిప్‌ల జారీ వంటి ప్రక్రియలు పూర్తిగా పారదర్శకంగా, వేగవంతంగా జరుగుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. దీంతో పరిపాలనలో జవాబుదారీతనం పెరగడంతో పాటు సిబ్బందికి మెరుగైన సేవలు అందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు, మత్స్యకార సహకార సంఘాలు తదితర సహకార సంస్థలను ఆధునీకరించడం, వాటిని ఆర్థికంగా బలోపేతం చేయడం, డిజిటల్ సేవలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావడమే జిల్లా సహకార అభివృద్ధి కమిటీ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి ఎస్.మురళీకృష్ణ, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జడ్.వెంకటేశ్వరరావు, జిల్లా పౌర సరఫరా అధికారి ఎన్. మీసరోజ, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ డి.శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ అధికారి కోటిలింగం, డైరీ డెవలప్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్, డీసీసీబీ జనరల్ మేనేజర్ మాధవి, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# సర్ ప్రక్రియను ఇంటింటికీ వెళ్లి స్వయంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





### మ్యాపింగ్ శాతం పెంచాలి
### ఖచ్చితత్వంతో పూర్తి చేయాలి.. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలి.. పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారే లక్ష్యం
### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీప్ జూలై 2 నంది పత్రిక** జిల్లాలో ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని వేగవంతంగా, పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. గురువారం తాడేపల్లిగూడెం మండలం బంగారుగూడెం గ్రామంలోని ఎన్టీఆర్ నగర్‌లో విధులు నిర్వహిస్తున్న బూత్ లెవల్ అధికారుల (బీఎల్‌వోలు) పనితీరును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఎన్యుమరేషన్, ఓటర్ల ధృవీకరణ, మ్యాపింగ్, ఫారాల పంపిణీ, సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియలను క్షుణ్ణంగా పరిశీలించి బీఎల్‌వోలతో మాట్లాడారు. ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్ ఫారాలు అందించారా, ఎంత శాతం పంపిణీ పూర్తయింది, ఓటర్ల వివరాల మ్యాపింగ్ ఎంతవరకు పూర్తయింది, కొత్త ఓటర్ల నమోదు, ఫారాల డిజిటలైజేషన్ పురోగతి ఎలా ఉందనే అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్వయంగా ఇంటింటికీ వెళ్లి ఓటర్లతో మాట్లాడారు. ప్రతి అర్హత ఓటరికి ఎన్యుమరేషన్ ఫారం అందిందా అని తెలుసుకొని, ఫారాలను పూర్తిగా నింపి వీలైనంత త్వరగా బీఎల్‌వోలకు అందజేయాలని సూచించారు. ముఖ్యంగా 2004 సంవత్సరం తరువాత జన్మించిన అర్హులైన యువత తమ తల్లిదండ్రుల వివరాలతో పాటు అవసరమైన సమాచారాన్ని పూర్తి స్థాయిలో నమోదు చేసి సమర్పించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, జిల్లాలో ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం వేగంగా కొనసాగుతోందన్నారు. ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 98.6 శాతం పూర్తయిందని, మిగిలిన పంపిణీని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పంపిణీతో పాటు ఫారాలను తిరిగి సేకరించి, వాటిని డిజిటలైజేషన్ చేసి ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న బీఎల్‌వోలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే రెవెన్యూ యంత్రాంగం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం స్వచ్ఛమైన, ఖచ్చితమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించడమేనని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఓటరును సరైన పోలింగ్ కేంద్రానికి మ్యాప్ చేయడం అత్యంత కీలకమని, మ్యాపింగ్ శాతాన్ని పెంచడంతో పాటు ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని బీఎల్‌వోలను ఆదేశించారు. ప్రజలందరూ ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములై, ఎన్యుమరేషన్ ఫారాలను సకాలంలో పూర్తి చేసి అందజేయడం ద్వారా స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీలో సహకరించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ పరిశీలనలో ఆర్డీవో మన్నే సూర్యారావు, తహసీల్దార్ సునీల్ కుమార్, బీఎల్‌వోలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కల్వపూడి సచివాలయం ఆకస్మికంగా సందర్శించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం( కాళ్ల) బ్యూరో చీఫ్ జూలై 2, నంది పత్రిక** కాళ్ల మండలం, కలవపూడి సచివాలయాన్ని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. కలవపూడి గ్రామంలో రీ సర్వే ప్రక్రియ, భూ హద్దుల నిర్ధారణ, రికార్డుల నమోదు, ప్రజలకు అందిస్తున్న సేవలపై జాయింట్ కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రీసర్వే రికార్డును తనిఖీ చేశారు. ప్రభుత్వ భూములు, పోరంబోకు భూములపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రౌండ్ ట్రూత్‌ఇంగ్ పనులు ఏ విధంగా జరుగుతున్నవి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే సిబ్బందికి ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, నాణ్యతతో పనులు నిర్వహించాలని సూచించారు. భూ యజమానుల అభ్యంతరాలు, ఫిర్యాదులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో రీ-సర్వే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ వెంట ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ సుందర్ సింగ్, మండల సర్వేయర్, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు



# వికసిత్ భారత్ రోజ్‌గార్ గ్యారంటీ అభిజికా మిషన్ గ్రామీణ్ (విబిజీరాంజీ) పథకాన్ని బంగారుగూడెంలో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

### సంవత్సరానికి 125 పనిదినాలు రూ.312 దినసరి కూలీ.. ఉద్యానవన పంటలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు.. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్





**తాడేపల్లిగూడెం బ్యూరో చీప్: జూలై 2, నంది పత్రిక** తాడేపల్లిగూడెం మండలం బంగారుగూడెం గ్రామంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ రోజ్‌గార్ గ్యారంటీ అభిజికా మిషన్ గ్రామీణ్ (విబిజీరాంజీ) పథక ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా హాజరై గురువారం లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముందు రైతు బొట్టా నాగేశ్వరరావు వ్యవసాయ క్షేత్రంలో జిల్లా కలెక్టర్ పామ్ ఆయిల్ మొక్కలను నాటి, ఉద్యానవన పంటల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సబ్సిడీ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, గతంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్)గా అమలైన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించి, జూలై 1, 2026 నుంచి "వికసిత్ భారత్ రోజ్‌గార్ గ్యారంటీ అభిజికా మిషన్ గ్రామీణ్ (విబిజీరాంజీ)" పేరుతో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కొత్త పథకం కింద గ్రామీణ కుటుంబాలకు సంవత్సరానికి 125 పనిదినాలు కల్పించడంతో పాటు, దినసరి కూలీని రూ.312కు పెంచినట్లు వెల్లడించారు. గ్రామీణాభివృద్ధి, జీవనోపాధి, సహజ వనరుల పరిరక్షణ, విపత్తుల నివారణకు సంబంధించిన మొత్తం 318 రకాల పనులు ఈ పథకం ద్వారా చేపట్టవచ్చని చెప్పారు. వాటిలో నీటి భద్రత విభాగంలో 107 పనులు, గ్రామీణ మౌలిక సదుపాయాల విభాగంలో 90 పనులు, గ్రామీణ జీవనోపాధి విభాగంలో 86 పనులు, విపత్తుల నివారణ విభాగంలో 35 పనులు చేపట్టే అవకాశం ఉందని వివరించారు. ఉద్యానవన పంటల సాగుకు ప్రభుత్వం విస్తృత ప్రోత్సాహకాలు అందిస్తోందని, రైతులు తమ భూముల పరిస్థితులకు అనుగుణంగా వివిధ పంటలను ఎంపిక చేసుకొని సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్, కొబ్బరి, మామిడి, దానిమ్మ, నిమ్మ, సీతాఫలం, నేరేడు, సపోటా, చింత, మునగ తదితర ఉద్యానవన పంటల సాగుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. కొబ్బరి తోటల్లో అంతర పంటల సాగుకు కూడా ప్రత్యేక ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. మునగ ఆకుల నుంచి తయారయ్యే పొడికు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో మంచి డిమాండ్ ఉందని, ఇందులో ఐరన్, కాల్షియం, ఫోలిక్ యాసిడ్ వంటి పోషకాలు అధికంగా ఉండటంతో రైతులు మునగ సాగుపై కూడా దృష్టి సారించాలని సూచించారు. రైతులు తమకు అందుబాటులో ఉన్న భూములకు సంబంధించి ఉద్యానవన శాఖ అధికారులతో అంచనాలు (ఎస్టిమేట్లు) సిద్ధం చేయించుకుని, అవసరమైన మొక్కలను ఎంపిక చేసుకొని విబిజీరాంజీ పథకం ద్వారా లభించే ప్రయోజనాలను పొందాలని కోరారు. ఈ ప్రక్రియలో ఫీల్డ్ అసిస్టెంట్లు, విబిజీరాంజీ సిబ్బంది రైతులకు పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ డాక్టర్ కె.సి.హెచ్.అప్పారావు, ఆర్డీవో మన్నే సూర్యారావు, తహసీల్దార్ సునీల్ కుమార్, ఉద్యానవన శాఖ అధికారి పి.శ్రీలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి నారాయణరావు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి వి.సునీల్, తాడేపల్లిగూడెం ఎంపీపీ పొనుకుమాటి శేషలత, జెడ్పీటీసీ ముత్యాల రామాంజనేయులు, బంగారుగూడెం సర్పంచ్ గుర్ల సుబ్బలక్ష్మి, నవాబుపాలెం సొసైటీ అధ్యక్షులు అడపా ప్రసాద్, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రైతులు, విబిజీరాంజీ కూలీలు, అధికారులు పాల్గొన్నారు.





# డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్





వె ల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నార్కోటిక్స్ విభాగం అధికారులు విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలు, మాదకద్రవ్యాల వ్యసనాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు బానిసై విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యం, చదువు, కుటుంబ జీవితం, భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతింటాయని వివరించారు. తమ పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా డ్రగ్స్ వినియోగం లేదా విక్రయాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసు శాఖ లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సమాజాన్ని మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భీమవరం సుందరీకరణకు గ్రీనరీ ప్రణాళిక డివైడర్ల అభివృద్ధికి అంచనా వ్యయం సిద్ధం చేయాలి

## మున్సిపల్ ఇంజనీర్లకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశాలు



**భీమవరం బ్యూరో చీఫ్: జూలై 2, నంది పత్రిక** భీమవరం పట్టణంలోని ప్రధాన రహదారుల డివైడర్లను గ్రీనరీతో అభివృద్ధి చేసి నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అంచనా వ్యయాన్ని వెంటనే సిద్ధం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మున్సిపల్ ఇంజనీర్లను ఆదేశించారు. భీమవరం పట్టణ ప్రధాన రహదారుల వెంట గ్రీనరీ ఏర్పాటుపై మున్సిపల్ అధికారులు, ఇంజనీర్లతో జిల్లా జాయింట్ కలెక్టర్ తన ఛాంబర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, బాంబే స్వీట్స్ కూడలి నుంచి కాలువ వంతెన వరకు ఉన్న రహదారి డివైడర్లలో మొక్కలు నాటి సుందరీకరణ చేపట్టేందుకు సమగ్ర అంచనా వ్యయాన్ని రూపొందించాలని సూచించారు. అదేవిధంగా, నగరంలో సుందరీకరణ చేపట్టాల్సిన ఇతర ప్రాంతాలను గుర్తించి, వాటికి సంబంధించిన అంచనా వ్యయాన్ని సిద్ధం చేసి త్వరితగతిన నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నగరంలో కాలుష్య నివారణకు మొక్కల పెంపకం అత్యంత అవసరమని పేర్కొన్న జిల్లా జాయింట్ కలెక్టర్, పచ్చదనంతో నిండిన నగరం పాదచారులు, నగరవాసులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తుందని అన్నారు. పట్టణ పరిశుభ్రత కేవలం మున్సిపల్ సిబ్బంది బాధ్యత మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతగా భావించి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎ.రాంబాబు, మున్సిపల్ ఇంజనీర్లు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు

## విడుదల చేయాలని కాలేజీల బంద్ విజయవంతం




పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలన్నింటినీ విడుదల చేయాలని కోరుతూ బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక మిర్యాలగూడ పట్టణంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యా సంస్థల కళాశాలల బంధు విజయవంతమైనట్లు బీసీ జేఏసీ పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకముందు బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేస్తానికే కాంగ్రెస్ పార్టీ ఉందని నమ్మించి ఈరోజు అధికారంలోకి వచ్చాక పేద పిల్లలు చదువుకుంటానికి పైసలు ఇస్తానికి ఆయనకు మనసు రావడంలేదని అన్నారు. కాలేజీ యాజమాన్యాలు పూర్తి ఫీజు కడితేనే విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇస్తామని చెబుతున్నాయని చేతకాని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని ఆయన డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇష్టం లేదన్నారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న పదివేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు. పాత పద్ధతిలోనే ఫీజు రియంబర్స్మెంట్ స్కీమును యధావిధిగా అమలు చేయాలని అన్నారు. మరియు పదివేల ర్యాంకు నిబంధనను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నాం విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య, రజక, బీసీ మహిళ సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, బీసీ యువజన సంఘం పట్టణ నాయకులు ఎస్ పి నాయుడు, బీసీ విద్యార్థి సంఘం పట్టణ కార్యదర్శి నక్క నాగరాజు ముదిరాజ్,యస్సి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు చిత్రం ఉమా, ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు ఉబ్బపల్లి శంకర్, సిరి గణేష్, శాంతికుమార్, శ్రీజ, శ్రీవల్లి, గాయత్రీ, సహస్ర, మానస, శ్రీవాణి, సిరి, సాయికుమార్, గౌతమ్, అశోక్ కుమార్, వెన్నెల, పావని, కరుణాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# డబిల్‌పూర్ మల్కా చెరువు కట్టపై తుమ్మ చెట్లతో ప్రమాదకర పరిస్థితి



మున్సిపాలిటీ పరిధిలోని డబిల్‌పూర్ గ్రామ మాల్కా చెరువు కట్టపై రోడ్డుకు ఇరువైపులా విస్తరించిన తుమ్మ చెట్లు వాహన దారులకు తీవ్ర ఇబ్బ ందులు కలిగిస్తున్నాయి. రోడ్డుపైకి వంగి ఉన్న కొమ్మల కారణంగా రాకపోకలు సాఫీగా సాగడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్ల కొమ్మలు దారిని ఆక్రమించడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల ఇప్పటికే పలు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని వారు తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, రాత్రివేళ ప్రయాణించే వారు మరింత ప్రమాదానికి గురయ్యే పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. వర్షాకాలంలో ఈ మార్గం మరింత ప్రమాదకరంగా మారుతోందని గ్రామస్తులు చెబుతున్నారు. చీకటి, వర్షం, వంగిన కొమ్మల కారణంగా ప్రయాణం కష్టతరమవుతోందని, ప్రాణనష్టం జరిగితే తప్ప అధికారులు స్పందించడం లేదని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. అందువల్ల సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, రోడ్డుపైకి వంగి ఉన్న తుమ్మ చెట్ల కొమ్మలను తొలగించి, చెరువు కట్టపై ప్రయాణించే ప్రజలకు భద్రత కల్పించే చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గ్రామ పంచాయతీ రికార్డులు అప్పగించక పోవడం, విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం

పాలకుర్తి మండలం జయ్యారం గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఎస్.డి. అమ్జద్ పాషాను సస్పెండ్ చేస్తూ గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షఉత్తర్వులు జారీ చేశారు. గతంలో శ్రీరాంపూర్ మండలం పందిల్ల గ్రామపంచాయతీ, పెద్దపల్లి మండలం కాపులపల్లి గ్రామపంచాయతీలలో విధులు నిర్వహించిన సమయంలో సంబంధిత గ్రామపంచాయతీల రికార్డులను ఇప్పటివరకు అప్పగించకపోవడంతో పాటు విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు మండల పంచాయతీ అధికారులు నివేదించినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ విషయమై పలుమార్లు ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఫోన్ ద్వారా మూడు రోజుల గడువు ఇచ్చి పందిల్ల, కాపులపల్లి గ్రామపంచాయతీల పూర్తి రికార్డులను అప్పగించాలని ఆదేశించినప్పటికీ, సంబంధిత పంచాయతీ కార్యదర్శి స్పందించలేదని, ఎలాంటి వివరణ కూడా సమర్పించలేదని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ రికార్డులను అప్పగించకపోవడం, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించకపోవడం, విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించడం వంటి అంశాలపై శాఖాపరమైన చర్యలు ప్రారంభించినట్లు కలెక్టర్ వెల్లడించారు. అందుబాటులో ఉన్న నివేదికలు, సాక్ష్యాధారాల పరిశీలన అనంతరం ఎస్.డి. అమ్జద్ పాషాను తక్షణ ప్రభావంతో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. శాఖాపరమైన విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు.సస్పెన్షన్ కాలంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శి ప్రధాన కార్యాలయంగా పాలకుర్తి మండలం జయ్యారం గ్రామపంచాయతీ నిర్ణయించినట్లు, జిల్లా పంచాయతీ అధికారి ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయాన్ని వీడరాదని, నిబంధనల ప్రకారం సబ్సిస్టెన్స్ అలవెన్స్ (జీవనభృతి) చెల్లించబడుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.




# ఇందిరమ్మ గృహాల నిర్మాణ కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంపెద్దకొడప్గల్ మండలంలోని బుర్గుపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ గృహ లబ్ధిదారుల ఇంటి నిర్మాణ ప్రారంభం (గ్రౌండింగ్) కోసం నిర్వహించిన హౌస్ మార్కింగ్ (మార్క్అవుట్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద పూర్తయిన ఒక గృహాన్ని ప్రారంభించి, గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎస్ఐఆర్ కార్యక్రమం పరిశీలన బుర్గుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించడంతో పాటు, బీఎల్‌వో యాప్ ద్వారా ఫారమ్‌ల డిజిటలైజేషన్ ప్రక్రియను తనిఖీ చేశారు. కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో బాన్సువాడ ఆర్డీవో, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, పర్యాటక శాఖ డిప్యూటీ ఇంజనీర్, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి, మిషన్ భగీరథ డివిజనల్ ఇంజనీర్, సీడీపీఓ, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల విద్యాశాఖ అధికారి, వైద్యాధికారి, పంచాయతీరాజ్, విద్యుత్, హౌసింగ్, మిషన్ భగీరథ, పర్యాటక శాఖల అసిస్టెంట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలి

జిల్లాలో ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు .గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికాల విద్యాలయాలు (కేజీబీవీలు), ఆదర్శ పాఠశాలలు, ఇతర రెసిడెన్షియల్ విద్యాసం స్థలను ఫుడ్ సేఫ్టీ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు.ఆహార పదార్థాల నిల్వ, తయారీ, పరిశుభ్రత, వడ్డింపు విధానాల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత సిబ్బందికి ఆహార భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లాలోని వైన్స్ షాపులకు అనుబంధంగా ఉన్న పర్మిట్ రూమ్‌లలో విక్రయిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను కూడా పరిశీ లించాలని తెలిపారు. పెద్ద ,పెద్ద హోటళ్లు, రెస్టారెంట్ల వంటశాలలను తరచూ తనిఖీ చేసి పరిశుభ్రత, ఆహార భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో నిర్ధారించాలని ఆదేశించారు .నిబంధనలు ఉల్లంఘిస్తున్న హోటళ్లు, రెస్టారెం ట్లను తాత్కాలికంగా మూసివేసి, అవసరమైన మార్పులు చేపట్టిన తర్వాత మాత్రమే తిరిగి నిర్వహించేందుకు అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని అధికారులను ఆదేశించారు.మే 29 తేదీన మంథని మార్కెట్ ప్రాంతంలో నిర్వహిస్తున్న శ్రీ సాయి ఫ్యామిలీ రెస్టారెంట్ అండ్ మెస్, జూన్ 13వ తేదీన

### ఎకో టూరిజం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలి



కామారెడ్డి జిల్లానిజాంసాగర్ సమీపంలో ఎకో టూరిజం ప్రాజెక్టు కింద నిర్మాణంలో ఉన్న కాటేజీలు, లగ్జరీ సూట్లు, డీలక్స్ గదులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సుమారు రూ.9.90 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టులో 7 డీలక్స్ గదులు, 10 సూట్ల నిర్మాణం జరుగుతోందని అధికారులు వివరించారు. పనులను వేగవంతం చేసి ఈ నెలాఖరు నాటికి పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. దీనిపై పర్యాటక శాఖ డిప్యూటీ ఇంజనీర్ స్పందిస్తూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

### కాంగ్రేసును ఇంటికి పంపించే సమయం వచ్చింది



అతితక్కువకాలంలో ప్రజావ్యతిరేకతను మూటగట్టుకొని తెలాంగాణా రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపే సమయం ఆసన్నమైందని బిజెపి ఎస్టీమోర్చా జిల్లాధ్యక్షుడు అరుణ్ రంజా స్పష్టం చేశారు. నూతనంగా బాద్యతలు చేపట్టిన అరుణ్ రంజాతో పాటు మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ రఫీని జిల్లా కార్యదర్శీ శివంగారి సతీష్ గురువారం జిల్లా కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ, 12యేళ్ళ నరేంద్రమోదీ పాలనపై దేశవ్యాప్తంగా జెన్ జీ యువత ప్రశంసలు కురిపిస్తోందని, సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదాన్ని మనస్ఫూర్తిగా విశ్వసిస్తోందన్నారు. అందుకే యే రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా బిజెపి ఘనవిజయం సాధిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో బొగ్గు కుంభకోణం జరిగితే మొట్టమొదటిగా స్పందించింది కేంద్రమంత్రి కిషన్ రెడ్డేనన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణా రాష్ట్రాన్ని 30యేళ్ళు వెనక్కి తీసుకెళ్ళాయని విమర్శించారు. ఎస్ఐఆర్ పై రెండు పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని అరుణ్ తీవ్రంగా ఖండించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా, భారతీయ జనతా పార్టీపై దుష్ప్రచారం చేసినా 2029లో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, నాయకులు గాదరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### కళాకారుల జీతాల సకాల చెల్లింపుపై ప్రభుత్వానికి పాలాభిషేకం చేసిన తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు

తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ప్రతి నెల ఒకటో తేదీన తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల జీతాలను వారి ఖాతాల్లో సకాలంలో జమ చేస్తుండటంపై హర్షం వ్యక్తం చేస్తూ, రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రభుత్వానికి వినూత్నంగా పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ, కళాకారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని జీతాలను ప్రతి నెల ఎలాంటి ఆలస్యం లేకుండా ఒకటో తేదీన విడుదల చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల కళాకారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తోందని, జీవనోపాధి మరింత సులభతరం అవుతోందని అన్నారు.ప్రభుత్వం కళాకారుల పట్ల చూపుతున్న శ్రద్ధకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగించాలని ఆకాంక్షించారు.దఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వంతడుపుల గణేష్, టీమ్ లీడర్ పొత్తూరి రాజు, సీనియర్ కళాకారులు ఎడమల శ్రీధర్ రెడ్డి, అకునూరి దేవయ్య, శ్రీరాముల రామచంద్రం, గడ్డం దేవయ్య, గడ్డం శ్రీనివాస్, గుగ్గిళ్ల పరశురాములు, పూడూరి సంజీవ్, అనుముల శిరీషతో పాటు జిల్లా వ్యాప్తంగా పలువురు కళాకారులు పాల్గొని ప్రభుత్వానికి తమ కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.



### హైదరాబాద్‌లో హోటళ్లకు మటన్ పేరుతో బీఫ్ సరఫరా.. ఇద్దరి అరెస్ట్!

హైదరాబాద్ నగరంలో మటన్ పేరుతో బీఫ్ అమ్ముతూ మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టురట్టయింది. నగరంలోని పలు హోటళ్లకు కల్తీ మాంసాన్ని సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) మరియు హైదరాబాద్ ఫుడ్ అడల్టరేషన్ సర్వైలెన్స్ టీమ్ (హెచ్-ఫాస్ట్) సంయుక్తంగా అరెస్ట్ చేశాయి. వారి నుంచి సుమారు 50 కిలోల కల్తీ మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు అధికారులు జూలై 1న ఈ ఆపరేషన్ నిర్వహించారు. ఉస్మాన్ మీట్ షాప్ యజమాని మహ్మద్ ఉస్మాన్, అయాన్ బీఫ్ షాప్‌లో పనిచేసే మహ్మద్ జహంగీర్ పాషాలుగా నిందితులను గుర్తించారు. వీరు మటన్‌లో బీఫ్‌ను కలపడం లేదా బీఫ్‌నే మటన్‌గా నమ్మించి హోటళ్లకు అమ్ముతున్నట్లు దర్యాప్తులో తేలింది. పట్టుబడిన నిందితులను తదుపరి విచారణ నిమిత్తం హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. వారిపై కేసు నమోదు చేసి, ఈ కల్తీ మాంసం సరఫరా నెట్‌వర్క్‌పై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# పెద్దపల్లి పట్టణంలోని బంధంపల్లి చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

అమృత్ 2.0 పథకం కింద పెద్దపల్లి పట్టణంలోని బంధంపల్లి చెరువును మినీ ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేస్తూ, జిల్లా ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే విహార కేంద్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం పెద్దపల్లి మున్సిపాలిటీ 1వ వార్డులోని బంధంపల్లి చెరువు వద్ద కొనసాగుతున్న అభివృద్ధి పనులను లిజిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, చేపడుతున్న పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అమృత్ 2.0 పథకం కింద రూ.2.50 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. చెరువు పరిసరాలను ప్రజలు సేదతీరే విధంగా అందంగా తీర్చిదిద్దడంతో పాటు, మినీ ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేసి జిల్లాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. శాంతినగర్ వైపు నుంచి సందర్శకులు సులభంగా చేరుకునేలా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, అవసరమైతే అదనపు నిధులు సమీకరించి మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే విధంగా పార్కులు, నడక మార్గాలు, విశ్రాంతి సదుపాయాలు తదితర మౌలిక వసతులను సమకూర్చాలని సూచించారు.పనుల అమలులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు దీర్ఘకాలం ఉపయోగపడే విధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పరిశీలనలో పెద్దపల్లి



మున్సిపల్ చైర్మన్, నూగిళ్ల మల్లయ్య,రెవెన్యూ డివిజనల్ అధికారి బి. గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,1 వ వార్డు కౌన్సిలర్ శైలజ సుధాకర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణాసియా రాక్‌బాల్ టోర్నమెంట్‌లో భారత్‌కు టైటిల్




నేపాల్ రాజధాని ఖాట్మండులో జూన్ 27 నుంచి నిర్వహించిన తొలి ప్రతిష్ఠాత్మక దక్షిణాసియా రాక్‌బాల్ టోర్నమెంట్‌లో భారత జట్టు అద్భుత ప్రతిభ కనబర్చి ఛాంపియన్‌గా నిలిచింది. బుధవారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్‌లో ఆతిథ్య నేపాల్ జట్టును ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. అంతకుముందు సెమీఫైనల్లో శ్రీలంకపై విజయం సాధించిన భారత జట్టు, ఫైనల్‌లోనూ ఆధిపత్యం చాటుతూ దక్షిణాసియా విజేతగా నిలిచింది. టోర్నమెంట్ విజేతగా నిలిచిన భారత జట్టుకు రూ.1 లక్ష నగదు బహుమతితో పాటు ప్రతి క్రీడాకారుడికి బంగారు పతకాలు ప్రదానం చేశారు. ఈ విజేత భారత జట్టులో మేడ్చల్ మండలం పూడూరు గ్రామానికి చెందిన యువ క్రీడాకారుడు ఇటబోయిన గోపాల్ యాదవ్ సభ్యుడిగా ఉండటం పట్ల గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. గోపాల్ యాదవ్ సాధించిన ఈ ఘనత పూడూరు గ్రామానికే కాకుండా తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని గ్రామస్తులు, క్రీడాభిమానులు, శ్రేయోభిలాషులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోపాల్ యాదవ్‌కు స్నేహితులు, గ్రామ పెద్దలు, క్రీడా అభిమానులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో భారత జట్టుకు విజయాన్ని అందించడమే కాకుండా యువతకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. భవిష్యత్తులో కూడా గోపాల్ యాదవ్ మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని భారతదేశా నికి, తెలంగా ణకు మరెన్నో విజయాలు అందించా లని,తన క్రీడా జీవితంలో మరిన్ని ఉన్న త శిఖరాలను అధిరోహిం చాలని ఆకాంక్షిం చారు.



# డ్రైనేజీ కోసం తవ్విన రోడ్డు.. ఏడాదిగా నరకయాతన








సెంట్రల్ డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం తవ్విన రహదారిని ఏడాది గడిచినా పునరుద్ధరిం చకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ ంటున్నారు. పట్టణంలోని కీలక ప్రభుత్వ కార్యాలయాలకు, రైల్వే స్టేషన్‌కు, పలు గ్రామాలకు అనుసంధానంగా ఉన్న ఈ ప్రధాన రహదారి ప్రస్తుతం భారీ గుంతలు, బురదతో ప్రమాదకరంగా మారింది.ఈ రహదారి ద్వారా ప్రతిరోజూ ఎమ్మార్వో కార్యాలయం, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, ప్రభుత్వ గ్రంథాలయం, రైల్వే స్టేషన్‌తో పాటు సమీప గ్రామాలకు వెళ్లే వేలాది మంది ప్రజలు ప్రయాణిస్తున్నారు. అయితే డ్రైనేజీ పనుల కోసం తవ్విన అనంతరం రోడ్డును పునరుద్ధరించ కపోవడంతో వర్షం కురిసిన ప్రతిసారీ గుంతల్లో నీరు నిలిచి బురదమయంగా మారుతోంది. దీంతో ద్విచక్ర వాహనదారులు జారి పడుతూ గాయాల పాలవుతుండగా, ఆటోలు, ఇతర వాహనాల రాకపోకలు కూడా తీవ్రంగా ఇబ్బందికరంగా మారాయి. స్థానికులు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ రహదారిపై అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సమస్య మరింత తీవ్రమవుతోందని, ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రహదారి పునరుద్ధరణ పనులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని స్థానికులు, వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మాచారెడ్డి సొసైటీ లో యూరియా

# గోలుమాల్ సొసైటీ లోనే 5 బస్తాల యూరియా పట్టివేత

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల కేంద్రంలోని సింగిల్ విండో సొసైటీలో 5 బస్తాల అక్రమ నిల్వ యూరియా బస్తాలను సొసైటీ సొసైటీ పాలకవర్గం సభ్యులు అధికారులు ఒక రూమ్ లో తాళం తీసి చూడగా అందులో అక్రమంగా 5 బస్తాల యూరియా , తాటి పత్రాలు ,మిగతా విత్తనాల బస్తాలు నిల్వ ఉండటంతో పాలకవర్గం అధికారులు విచారణ చేపట్టారు. ఇందులో సెక్రటరీ, మరియు ఏఈఓ ల పాత్ర ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తీరా ఆర తీయగా క్లర్క్ పద్మ వివరణ ఇస్తూ యూరియా బస్తాలు నిల్వ ఉండడానికి సెక్రెటరీ చంద్ర రెడ్డి కారణమని మరియు ఉన్న యూరియా బస్తాలు పంపిణీ చేయాలని ఏఈఓ పవన్ కు కోరగా ఎటువంటి సమాధానం చెప్పలేరని దీనికి నన్ను బలి చేసే సస్పెన్షన్కు గురి అయ్యానని ఆవేదన వ్యక్తపరిచారు. కావున యూరియా బస్తాల అక్రమ నిలువలపై చర్యలు చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని సొసైటీ పాలకవర్గ సభ్యులు అధికారులను కోరారు.



## నర్మెట ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం




**-వేద మంత్రోచ్చారణల మధ్య చిన్నారులతో అక్షరాలు దిద్దించిన ఉపాధ్యాయులు**
**-విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పెద్దల ఆశీస్సులు**

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల మనీశ్ కుమార్ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల నడుమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ రజిత కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు త్రివిక్రమ శర్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేద మంత్రోచ్చారణల మధ్య చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. విద్య ద్వారానే ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులను ఆశీర్వదించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరై చిన్నారులకు ఆశీస్సులు అందజేశారు. పిల్లలు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తహసీన్ సుల్తానా, అర్షద్, సునీత, లలిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపం

**-యూరియా బుకింగ్ విధానంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు**
**-నిబంధనలు ఉల్లంఘించిన ఎరువుల దుకాణాల లైసెన్సులు రద్దు చేయాలి**
**-కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతి రెడ్డి**



ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సకాలంలో యూరియా అందించాల్సిన సమయంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న యూరియా బుకింగ్ విధానం రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతి రెడ్డి విమర్శించారు. నంగునూరు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులకు అందాల్సిన యూరియా పక్కదారి పడుతోందని ఆరోపించారు. ఈ అంశంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చేర్యాల మండలంలోని విత్తన దుకాణాల్లో తనిఖీల సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా పత్తి, మొక్కజొన్న విత్తనాల విక్రయం జరిగినట్లు అధికారులు గుర్తించారని తెలిపారు. ఆ దుకాణాల్లో విత్తనాల విక్రయాలను నిలిపివేయడంతో పాటు వాటి లైసెన్సులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. యూరియా బస్తాపై నిర్ణీత ధర కంటే అధిక ధరలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రైతులను దోపిడీ చేస్తున్న ఎరువుల దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఒక్కో యూరియా బస్తాపై సుమారు రూ.1,701 సబ్సిడీ అందిస్తోందని అన్నారు. రైతులకు రూ.266కే యూరియా లభిస్తోందని చెప్పారు. అయినప్పటికీ కొందరు వ్యాపారులు అధిక ధరలకు విక్రయించడం అన్యాయమని పరకాల పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే చర్యలు తీసుకుని యూరియా సరఫరాను పారదర్శకంగా నిర్వహించాలని ఆయన కోరారు.

## పెద్ద కొడప్గల్ మండలంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంపెద్ద కొడప్గల్ మండలంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద పూర్తయిన ఒక ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహ లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి, కొత్త ఇంటిలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ గృహాలను నిర్మిస్తోందని పేర్కొన్నారు. ఇంటి నిర్మాణ నాణ్యతను పరిశీలించిన జిల్లా కలెక్టర్, లబ్ధిదారులకు అందుతున్న ప్రభుత్వ సహాయంపై ఆరా తీశారు. మిగిలిన గృహ నిర్మాణ పనులను కూడా వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన ప్రతి లబ్ధిదారుకు త్వరగా అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సౌదీలో తెలంగాణ కార్మికుడి కన్నీటి గాథ..

ఉపాధి నిమిత్తం సౌదీ అరేబియా వెళ్లి, పన్నెండేళ్లుగా అక్కడే చిక్కుకుపోయిన తెలంగాణ వాసి చివరకు విగతజీవిగా స్వదేశానికి చేరుకున్నాడు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన దుబ్బల దాసు అనే వ్యక్తి జూన్ 17న రియాద్‌లో గుండెపోటుతో మరణించాడు. భారత రాయబార కార్యాలయం, పలువురు సామాజిక కార్యకర్తల కృషితో అతడి మృతదేహాన్ని గురువారం ఇండిగో విమానంలో హైదరాబాద్‌కు తరలించారు. కోనరావుపేట గ్రామానికి చెందిన దాసు, సరైన నివాస అనుమతి పత్రాలు, పాస్‌పోర్ట్ లేకపోవడంతో గత పన్నెండేళ్లుగా స్వదేశానికి తిరిగి రాలేకపోయాడు. రియాద్‌లోనే ఉంటూ చిన్నచిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. అతడికి భార్య, చదువుకుంటున్న కుమార్తె, కుమారుడు ఉన్నారు. దాసు మృతదేహాన్ని స్వదేశానికి పంపేందుకు సౌదీలోని భారత రాయబార కార్యాలయం, గల్ఫ్ వర్కర్స్ అసోసియేషన్ కమిటీ, సాటా ఈస్టర్న్ వంటి సంస్థలు సహకరించాయి. మహమ్మద్ ఫారూఖ్, అబ్దుల్ రఫీక్, రంజిత్, ముజమ్మిల్ వంటి సామాజిక కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకుని, అవసరమైన పత్రాలను సిద్ధం చేయించారు. ఎలైట్ ఫ్లైట్ ఫార్వార్డింగ్ సంస్థ ద్వారా మృతదేహాన్ని హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి తరలించారు.

# మంచు లింగ దర్శనానికి వేళాయె..

శివ నామస్మరణతో జమ్మూ కాశ్మీర్ మారుమోగిపోతోంది. లక్షలాది మంది భక్తులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పవిత్ర అమర్‌నాథ్ యాత్ర గురువారం (జూలై 02) ఉదయం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. తెల్లవారుజామున 4:50 గంటలకు జమ్మూలోని భగవతి నగర్ యాత్రి నివాస్' బేస్ క్యాంప్ నుండి యాత్రికుల తొలి బృందాన్ని జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు సునీల్ శర్మతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తొలి విడతలో భాగంగా పహల్గామ్, బల్తాల్ మార్గాల ద్వారా ప్రయాణించేందుకు సుమారు 6,000 నుండి 7,000 మంది భక్తులు తరలివెళ్లారు. బేస్ క్యాంప్ అంతా 'బమ్ బమ్ భోలే', 'హర్ హర్ మహాదేవ్' అనే నామస్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. బాబా బర్ఫానీ (మంచు శివలిం గం) దర్శనం కోసం దేశం నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులతో బేస్ క్యాంప్‌లు కిక్కిరిసి పోయాయి. రెండు మార్గాల్లో పవిత్ర గుహ వైపు ప్రయాణంఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర జూలై 03 నుండి ప్రారంభమై ఆగస్టు 28 వరకు మొత్తం 57 రోజుల పాటు సాగనుంది. తొలి బృందంలో బయలు దేరిన భక్తులు రెండు మార్గాల ద్వారా పవిత్ర గుహకు చేరుకోనున్నారు. బల్తాల్ మార్గం ఇది సన్నని, కొండ మార్గం. ఈ మార్గం గుండా వెళ్లే భక్తులు జూలై 3వ తేదీన పవిత్ర గుహకు చేరుకుని బాబా బర్ఫానీని దర్శించుకుంటారు. ఇక పహల్గామ్ మార్గం సాంప్రదా యకమైన ఈ సుదీర్ఘ మార్గం గుండా ప్రయాణించే భక్తులు జూలై 4వ తేదీన పవిత్ర గుహకు చేరుకుం టారు. భక్తులు యాత్ర ప్రారంభ రోజుల్లోనే వెళితే, మంచు శివలింగంపూర్తి రూపంలో దర్శనమిస్తుందనే ఆశతో ఎంతో ఉత్సాహంగా అడుగులు వేస్తున్నారు.

**కట్టుదిట్టమైన భద్రత.. డ్రోన్లతో నిఘా!**

అమర్‌నాథ్ యాత్ర సురక్షితంగా, ప్రశాంతంగా సాగేందుకు కేంద్ర ప్రభుత్వం, జమ్మూ కశ్మీర్ యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. యాత్రా మార్గంతో పాటు జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-44) పొడవునా భారీగా భద్రతా బలగాలను మోహరించారు. సిసిటివి కెమెరాలు, అత్యాధునిక డ్రోన్ నిఘా మరియు నిరంతర గస్తీ ద్వారా భద్రతను పర్యవేక్షిస్తున్నారు. భక్తుల రక్షణే తమకు అత్యంత ప్రాధాన్యత అని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అధికారులు తెలిపారు. గత రికార్డులను బ్రేక్ చేస్తూ ఈ ఏడాది అత్యధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.. యాత్రికులందరూ బోర్డు జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## 70 ఏళ్ల వయస్సులో ఇస్రో మాజీ సైంటిస్ట్ చింతకింది విఠల్ న్యాయవాదిగా ప్రస్థానం

వయస్సు కేవలం ఒక సంఖ్య మాత్రమేనని, సాధించాలనే సంకల్పం ఉంటే ఏ వయస్సులోనైనా కొత్త శిఖరాలను అధిరోహించవచ్చని నిరూపించారు ఇస్రో మాజీ సైంటిస్ట్ చింతకింది విఠల్ (70). సంవ త్సరాల వయస్సులో ఆయన అఖిల భారత న్యాయ వాదుల పరీక్ష లో ఉత్తీర్ణత సాధించి, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి అధికారికంగా 'సర్టిఫికేట్ ఆఫ్ ప్రాక్టీస్' అందుకోవడం విశేషం. కలాం టీంలో ఇంజనీర్‌గా సేవలు: వృత్తిరీత్యా ఇంజనీర్ అయిన చింతకింది విఠల్ (స్వర్గీయ గంగారాం చింతకింది కుమారుడు) గతంలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ లో ప్రతిష్టాత్మకమైన బాధ్యతలు నిర్వహించారు. దేశ మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి నేతృత్వంలోని టీంలో సైంటిస్ట్‌గా పని చేసిన అనుభవం ఆయనకు ఉంది. అంతరిక్ష రంగంలో దేశానికి ఎనలేని సేవలందించిన ఆయన, పదవీ విరమణ తర్వాత సమాజానికి చట్టపరంగా సేవ చేయాలనే ఉద్దేశంతో



న్యాయశాస్త్రం వైపు అడుగులు వేశారు. సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ స్ఫూర్తితో లావీ చేసినట్లు తెలిపారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ గారిని స్ఫూర్తిగా తీసుకుని తాను న్యాయశాస్త్రంలో ఉన్నత చదువులైన ఎల్ఎల్ఎమ్ (లావీ) పూర్తి చేసినట్లు చింతకింది విఠల్ మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా తెలిపారు. రాపోలు భాస్కర్ గారి మార్గదర్శకత్వం, ఆయన సీనియార్టీ తదుపరి జీవితంలో చట్టంపై అవగాహన పెంచుకోవడానికి ఎంతో దోహదపడ్డాయని ఆయన పేర్కొన్నారు.

**బార్ కౌన్సిల్ గుర్తింపు**

ఈ క్రమంలోనే ఆయన 13 జూలై 2024 న తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్‌లో అడ్వకేట్‌గా (ఎన్రోల్‌మెంట్ నంబర్: TS/1209/2024) నమోదయ్యారు. అనంతరం, దేశవ్యాప్తంగా ప్రాక్టీస్ చేయడానికి లాయర్లకు తప్పనిసరి అయిన ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసి, 07 జనవరి 2026 న అధికారిక ప్రాక్టీస్ పత్రాన్ని సొంతం చేసుకున్నారు. 70 ఏళ్ల వయస్సులో, ఒక ఇంజనీర్‌గా మరియు ఇస్రో శాస్త్రవేత్తగా ఉండి కూడా, పట్టుదలతో న్యాయవాదిగా మారిన చింతకింది విఠల్ గారి ప్రస్థానం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ గారు అభినందనలు తెలిపారు.

## అయ్యో.. ఇలాంటోళ్ల మధ్యనా మనం బతుకుతున్నాం..?

# వృద్ధురాలి నగలపై కన్నేసి

కరీంనగర్‌లో కూలీ పని పేరుతో ఓ వృద్ధురాలిని నమ్మించి తీసుకెళ్లిన దుండగుడు ఆమె ఒంటిపై ఉన్న బంగారు నగలు దోచుకుని వ్యవసాయ బావిలోకి తోసేశాడు. దాదాపు 24 గంటల పాటు బావిలోనే ప్రాణాల కోసం పోరాడిన ఆమెను స్థానికులు రక్షించగా, రాపిడో బుకింగ్, సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు కరీంనగర్ జిల్లాలో దారుణ ఘటన చోటు చేసుకుం ది. దాదాపు 24 గంటల పాటు వ్యవసాయ బావిలోనే చిక్కుకుంది ఓ వృద్ధురాలు. తన తల్లి కనిపించకుండా పోయిందని తనయుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కూలీ పని ఉందని చెప్పి తీసుకెళ్లి.. వృద్ధురాలి ఒంటిపై ఉన్న నగలు దోచుకెళ్లి ఆమెను బావిలో తోసేయడం సంచలనంగా మారింది.లేబర్ అడ్డాలో కూలీకి పిలిచి... కరీంనగర్‌లోని కిసాన్‌నగర్‌కు చెందిన లక్ష్మీ అనే వృద్ధురాలు బుధవారం ఉదయం కూలి పని కోసమని టవర్ సర్కిల్ లేబర్ అడ్డా వద్దకు చేరుకుంది. ఆమెను కొడుకు బైక్‌పై అక్కడ డ్రాప్ చేశాడు. అతడు వెళ్లిన కొద్దిసేపటి తరువాత ఓ వ్యక్తి వచ్చి కూలి పని చేసేందుకు రావాలని అడగగా ఇందుకు ఆమె సమ్మతించింది. వెంటనే రాపిడో బైక్ బుక్ చేసిన సదరు వ్యక్తి తిమ్మాపూర్ స్టేజ్ వద్ద డ్రాప్ చేయాలని సూచించాడు. మరో వాహనంపై రాపిడో బైక్‌ను ఫాలో అయిన అగంతకుడు తిమ్మాపూర్ స్టేజ్ వద్దకు చేరుకున్న తరువాత ఆమెను తన బైక్‌పై డైరీ మీదుగా నుస్తులాపూర్ సమీపంలోని పంట పొలాల్లోకి తీసుకెళ్లాడు. ఆ తరువాత ఆమెను బెదిరించిన అగంతకుడు ఆమె ఒంటిపై ఉన్న అర తులం బంగారు ఆభరణాలను లాక్కుని వ్యవసాయ బావిలోకి తోసేశాడు. లక్ష్మీకి ఈత రావడంతో ఆమె బావిలో ఈదుకుంటూ వేలాడుతున్న తాడును పట్టుకుని ప్రాణాలు దక్కించుకునే ప్రయత్నం చేసింది. ఈ విషయాన్ని గమని ంచిన అగంతకుడు ఆమె ఆసరగా చేసుకున్న తాడును కూడా కోసేసి పరార్ అయ్యాడని చెప్తోంది. బావిలో దొరికిన మరో ఆసరా ఆధారంగా గురువారం ఉదయం వరకూ అందులోనే ఉండిపోయింది. గురువారం ఉదయం వ్యవసాయ బావి నుండి అరుపులు వినిపిస్తుండడంతో ఆమెను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చి బయటకు తీశారు. అయితే, పనికి వెళ్లే ముందు నుస్తులాపూర్‌లో కూలీ పనికి వెలుతున్నానని కొడుక్కి కాల్ చెప్పింది లక్ష్మీ. మిస్సింగ్... బుధవారం కూలీ పని కోసం టవర్ సర్కిల్ లేబర్ అడ్డా వద్ద డ్రాప్ చేసిన తరువాత తన తల్లి కనిపించకుండా పోయిందని, కాల్ చేసినా లిఫ్ట్ చేయడం లేదని ఆమె తనయుడు కరీంనగర్ త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బుధవారం రాత్రి ఎఫ్ఐఆర్ జారీ చేసిన పోలీసులు ఆమె గురించి ఆరా తీయగా టవర్ లోకేషన్ నుస్తులాపూర్ ఏరియాలో ఉన్నట్టుగా తెలుస్తోందని పోలీసులు వివరించారు. గురువారం ఉదయం వ్యవసాయ బావిలో లక్ష్మీ ఉందన్న సమాచారం అందుకున్న కొడుకుతో పాటు కుటుంబ సభ్యులంతా అక్కడకు చేరుకున్నారు.



**రాపిడో బుక్ చేయడంతో...**

కూలీ పని చేసేందుకు లక్ష్మీని తీసుకెళ్లేందుకు వచ్చిన అగంతకుడు రాపిడో యాప్ ద్వారా బైక్ బుక్ చేయడంతో పోలీసులు సాంకేతికతను అంది పుచ్చుకుని అగంతకుడిని గుర్తించే అవకాశాలు ఉన్నాయి. అలాగే సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా కూడా అగంతకుడిని గుర్తించేందుకు రంగంలోకి దిగినట్టు సమాచారం. టవర్ సర్కిల్ నుండి తిమ్మాపూర్ స్టేజ్ వరకు ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీ సేకరించినట్టయితే అసలు విషయం వెలుగులోకి రానుంది. అయితే వృద్ధురాలిని తీసుకెళ్లేందుకు రాపిడో యాప్ ద్వారా బైక్ బుక్ చేసిన అగంతకుడు ఆమెను తన వాహనంపై ఎందుకు తీసుకెళ్లలేదు..? తిమ్మాపూర్ స్టేజ్ వద్దకు చేరుకున్న తరువాత తన వాహనంపై తీసుకెళ్లి దోపిడీ చేసేందుకు ముందుగానే స్కెచ్ వేసుకుని ఉంటాడన్న అనుమానాం వ్యక్తం అవుతోంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com